

నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162



ఎడిటర్: మహేష్ యాదవ్ | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2030 | సంచిక : 307 | గురువారం 19 - నవంబర్ - 2026 | పేజీలు : 12 | వెల-3

Published From : KURNOOL circulated at Nandyal Alluri SitharamaRaju,Anakapalli,Anantapur,Annamayya,Bapatla,Chittoor, Konaseema,East Godavari,Eluru,Guntur,Kakinada,Krishna,,NTR, Palnadu,Parvathipuram Manyam,Prakasam,Nellore,Sri Sathya Sai,Srikakulam,Tirupati,Visakhapatnam,Vizianagaram,West Godavari, YSR Kadapa,Hyderabad,Ranga Reddy,Medchal-Malkajgiri,Warangal,Hanamkonda,Nizamabad,Karimnagar, Khammam,

రాప్తాడు బాలిక ఒక ఫైటర్.. త్వరలోనే కోలుకుని వస్తుంది



బెంగకూరు మణిపాల్ వైద్యులతో మంత్రి లోకేశ్ వీడియో సమీక్ష

వేగంగా కోలుకుంటూ, నడవడం ప్రారంభించిన రాప్తాడు బాలిక

త్వరలోనే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశం 2లో

పూర్తిగా కోలుకునేంత వరకు అండగా ఉంటానని లోకేశ్ భరోసా

చిన్నారి ప్రాణాలు కాపాడిన వైద్య బృందానికి మంత్రి కృతజ్ఞతలు

అక్వాన్ తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రైతులు, మత్స్యకారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలి.. 2లో

కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



అమెజాన్ ఆదివాసీల అరణ్యరోదన!

- అడవిని కొల్లగొడుతున్న మాఫియా.. ఆదివాసీలను తరుముతున్న వేటగాళ్లు!
- అడవులు మాయం.. ఆదివాసీల ఆవాసాలు ఖతం.. మాఫియా దౌర్జన్యాలు!
- అడవిలోనూ బతుకు పోరాటమే!
- ఆదివాసీలపై మాఫియా వేట!
- అమెజాన్‌లో ఆవాసాలు కోల్పోతున్న అవా తెగ..
- ఆహారం కోసం బయటకు వచ్చిన 20 మంది
- అక్రమ కలప స్మగ్లర్లు, వేటగాళ్లు, పశుపోషకుల ఆగడాలు..
- ప్రాణాలకు తెగించి పోరాడుతున్న ఫారెస్ట్ గార్డియన్లు 2లో
- పిల్లలు, వృద్ధుల ఆరోగ్యంపై ఆందోళన.. ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టిన బ్రెజిల్ ప్రభుత్వం

బ్రెజిల్ అమెజాన్ అడవుల్లో నివసిస్తున్న అవా తెగ ఆదివాసీల మనుగడ ప్రమాదంలో పడ్డాయి. బయటి ప్రపంచంతో సంబంధాలు లేకుండా ప్రకృతితో మమేకమై జీవిస్తున్న సుమారు 20 మంది ఆదివాసీలు ఆహారం కోసం అడవి దాటి బయటకు రావడం కలకలం రేపుతోంది. అక్రమ కలప స్మగ్లర్లు, వేటగాళ్లు, పశుపోషకుల చొరబాట్లతో వారి ఆవాసాలు క్రమంగా కుంచించుకుపోతున్నాయి. తరతరాలుగా నివసిస్తున్న భూముల్లోనే వారు అభద్రతను ఎదుర్కొంటున్నారు. ఆదివాసీల హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వ యంత్రాంగం అక్రమ ముఠాలపై ఎంతవరకు చర్యలు తీసుకుంటోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అడవులను కొల్లగొడుతున్న మాఫియా దౌర్జన్యాలు, ఆదివాసీల ఆకలి బాధలు, వారి మనుగడకు ఎదురవుతున్న ముప్పు, అమెజాన్ అటవీ పరిరక్షణలో ప్రభుత్వ బాధ్యతలను ఈ కథనం వివరిస్తుంది. అంతర్జాతీయ ప్రతినిధి నందిపత్రిక

అడవే ఇల్లు.. ప్రకృతే జీవనాధారం.. వేట, సేకరణే బతుకుదెరువు. బయటి ప్రపంచంతో సంబంధాలు లేకుండా తరతరాలుగా జీవిస్తున్న ఆదివాసీలకు ఇప్పుడు అడవిలోనూ భద్రత కరువైంది. అభివృద్ధి పేరుతో అడవులను ఆక్రమిస్తున్న అక్రమ కలప వ్యాపారులు, వేటగాళ్లు, పశు పోషకుల దౌర్జన్యాలు వారి మనుగడనే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. అడవుల్లో స్వేచ్ఛగా తిరుగుతూ ఆహారాన్ని సంపాదించుకునే





టీడీపీ శ్రేణులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం..

ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపు

ప్రతి వార్డులో గెలుపు కోసం కృషి చేయాలి

తెలుగుదేశం పార్టీ శ్రేణులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయతీ, రెండో దశ పట్టణ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. తదుపరి ఎన్నికల్లోనూ విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణుల మధ్య ఐక్యత శాశ్వతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

ఐక్యతే పార్టీ బలం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని చంద్రబాబు సూచించారు. కూటమి సత్తా చాటేందుకు స్థానిక ఎన్నికలు మంచి అవకాశమని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో సాధించిన ఓట్ల శాతం కంటే ఇప్పుడు మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని అన్నారు.

రాబోయే 23 స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమిని ఆశీర్వదించండి



స్థానిక ఎన్నికల్లో కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారన్న మంత్రి నాదెండ్ల



చెక్ బౌన్స్ కేసులో నిర్మాత బండ్ల గణేశ్‌కు ఏడాది జైలు శిక్ష

టాలీవుడ్ నిర్మాత బండ్ల గణేశ్‌కు ఏడాది జైలు శిక్ష విధించిన ఒంగోలు కోర్టు

చెక్ బౌన్స్ కేసులో రూ. 95 లక్షల భారీ జరిమానా విధింపు

బాధితుడికి అయిన కోర్టు ఖర్చులను కూడా బండ్ల గణేశ్ భరించాలని ఆదేశం 2లో



టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్‌కు న్యాయస్థానంలో ఊహించని ఎదురుదెబ్బ తగిలింది.

వరదలకు చెక్.. భూగర్భ జలాలకు బూస్ట్!

భూగర్భ జలాల పెంపునకు హైడ్రా మాస్టర్‌ప్లాన్!

నగరంలో నీటి నిల్వపై హైడ్రా ఫోకస్ 2లో

శాస్త్రవేత్తలతో హైడ్రా చర్చలు..

వరద నియంత్రణ, రీచార్జి ప్రాంతాల గుర్తింపుపై దృష్టి

ఇంటికో ఇంకుడు గుంతకు రూ.10 లక్షల బహుమతులు

హైదరాబాద్, నగరంలో భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు వర్షాకాలంలో వరద ముప్పును తగ్గించేందుకు హైడ్రా శాస్త్రీయ కార్యాచరణకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా భూగర్భ జలాల లభ్యత, వర్షపాతం, భూమిలోకి నీరు ఇంకే ప్రాంతాలు, వరద నీటిని ఒడిసిపట్టే మార్గాలపై వివిధ శాస్త్ర, పరిశోధనా సంస్థల ప్రతినిధులతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బుధవారం హైడ్రా కార్యాలయంలో సమావేశమయ్యారు. అర్బన్ ఫ్లడ్ రిస్క్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ (యూఎఫ్ఆర్ఎంపీ) మూడో దశలో భాగంగా క్యూర్ ప్రాంతంలో చేపట్టాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చించారు. నగరంలో ఎక్కడెక్కడ భూగర్భ జలాలు సమృద్ధిగా ఉన్నాయి? ఏ ప్రాంతాల్లో నీటి మట్టాలు తక్కువగా ఉన్నాయి?



జగన్ ఆస్తుల కేసులో మరో చార్జిషీట్ దాఖలు

వైఎస్ జగన్ ఆస్తుల కేసులో 10వ చార్జ్‌షీట్ దాఖలు చేసిన ఈడీ

హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టులో అభియోగపత్రం సమర్పణ

దాల్మియా సిమెంట్స్ వ్యవహారంలో మనీలాండరింగ్ ఆరోపణలపై దర్యాప్తు

పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమిదే విజయం: పల్లా



గత ఆంధ్ర పాలకుల కంటే రేవంత్ రెడ్డి వల్లే తెలంగాణకు ఎక్కువ నష్టం జరుగుతోంది:

కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయన్న కేటీఆర్

సాగర్ ప్రాజెక్టు నుంచి ఏపీ 90 టీఎంసీల నీటి మళ్లింపునకు యత్నిస్తోందని ఆరోపణ

జల్ జీవన్ మిషన్ పేరుతో నీటి వినియోగానికి కేంద్రం సహకరిస్తోందని విమర్శ 2లో



అమెజాన్‌లో ఆదివాసీల అరణ్యరోదన!

పరిస్థితులు కనుమరుగవుతున్నాయి. చివరకు తమ ఆవాసాల నుంచి బయటకు వచ్చి ఇతరులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఎదురవుతోంది. బ్రెజిల్ అమెజాన్ అడవుల్లో తాజాగా వెలుగుచూసిన 20 మంది అవా తెగ ఆదివాసీల ఘటన ఈ విషాదానికి అద్దం పడుతోంది. ఇది కేవలం అరుదైన దృశ్యం కాదు.. అడవుల ఆక్రమణలు ఆదివాసీల జీవితాలను ఎంతలా ప్రభావితం చేస్తున్నాయో చెప్పే హెచ్చరిక.

ఆకలి తీర్చుకోవడానికి అడవి దాటి..
20 మంది రాకతో కలకలం!

బ్రెజిల్‌లోని ఈశాన్య ప్రాంతమైన మారన్యావో రాష్ట్రంలో అరరిబోయా (ూతీుతీఱఎశీఱు) ఆదివాసీ భూభాగం ఉంది. ఇక్కడ గుఅజాజారా (+ఱుయిుయిుతీు) ఆదివాసీలతో పాటు బయటి ప్రపంచంతో సంబంధాలు లేని అవా తెగకు చెందిన కొన్ని సమూహాలు నివసిస్తున్నాయి. నవంబర్ 16న సుమారు 20 మంది అవా ఆదివాసీలు తవారి (ుుుతీఱ) గ్రామం సమీపంలోని ప్రభుత్వ నియంత్రణ కేంద్రం వద్దకు వచ్చారు. అక్కడ ప్రభుత్వ బృందాన్ని సంప్రదించి దుంపజాతికి చెందిన యామ్స్ (ుుఎం) ఆహారంగా కోరినట్లు సర్వైవల్ ఇంటర్నేషనల్ వెల్లడించింది. వాటిని తీసుకుని తిరిగి అడవిలోకి వెళ్లిపోయారు. దశాబ్దాల తర్వాత ఈ స్థాయిలో అవా ఆదివాసీలు బయటకు వచ్చి ఇతరులతో సన్నిహితంగా మెలగడం ఇదే తొలిసారి కావచ్చని హక్కుల కార్యకర్తలు చెబుతున్నారు. సాధారణంగా వేట, సేకరణ ద్వారా ఆహారాన్ని సంపాదించుకునే ఈ సమూహం అకస్మాత్తుగా బయటకు రావడం వెనుక కారణాలపై ఆందోళన వ్యక్తమవుతోంది. అడవిలోకి బయటి వ్యక్తుల చొరబాట్లు పెరగడం, వారి జీవనాధారానికి ముప్పు ఏర్పడటం ఇందుకు కారణమై ఉండవచ్చని కార్యకర్తలు అనుమానిస్తున్నారు. అయితే, వారు బయటకు రావడానికి అసలు కారణం ఇంకా నిర్ధారణ కాలేదు.

పిల్లలు, వృద్ధుల పరిస్థితిపై ఆందోళన..

ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు బయటకు రావడంతో మరో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. అవా సమూహంలో ఉన్న కొందరు పిల్లలు, వృద్ధులు శారీరకంగా బలహీనంగా, బాగా సన్నగా కనిపించడంపై స్థానిక ఆదివాసీ సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. మారన్యావో ఆదివాసీ సంస్థల సమన్వయ వేదిక కోఆపిమా (జూూఱా×పీూఱా) ఈ విషయాన్ని ప్రస్తావించింది. బయటి ప్రపంచంతో సంబంధాలు లేని ఆదివాసీలకు సాధారణ అంటువ్యాధులే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. ఎందుకంటే వారికి బయటి సమాజంలో వ్యాపించే అనేక వ్యాధులపై తగిన రోగనిరోధక శక్తి ఉండకపోవచ్చు. అందువల్ల ఇలాంటి పరిచయాలు అనుకోకుండా విస్తరించకుండా, వారి ఆరోగ్యానికి ముప్పు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంస్థలు హెచ్చరిస్తున్నాయి.

అడవులను కొల్లగొడుతున్న కలప మాఫియా..

అవా తెగ ఆదివాసీలకు అమెజాన్ అడవులే ప్రపంచం. అక్కడ లభించే పండ్లు, దుంపలు, వన్యప్రాణులు వారి ఆహార అవసరాలను తీరుస్తాయి. కానీ అక్రమ కలప వ్యాపారులు అడవుల్లోకి చొరబడి విలువైన చెట్లను నరికివేస్తున్నారు. వేటగాళ్లు వన్యప్రాణులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. పశు పోషకులు తమ వ్యాపారాలను విస్తరించేందుకు అడవులను ఆక్రమిస్తున్నారు. ఈ అక్రమ కార్యకలాపాల కారణంగా అడవుల విస్తీర్ణం తగ్గిపోవడమే కాకుండా ఆదివాసీల ఆహార వనరులు కూడా దెబ్బతింటున్నాయి. ఒకప్పుడు తమకు అందుబాటులో ఉన్న అడవి ప్రాంతాల్లోకి వెళ్లేందుకు కూడా ఇప్పుడు వారు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. చుట్టూ చొరబాటుదారులు పెరుగుతుండటంతో వారి నివాస ప్రాంతాలు క్రమంగా చిన్నవవుతున్నాయి. సర్వైవల్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ కరోలిన్ పియర్స్ కూడా అవా తెగ ప్రజలు అమెజాన్‌లోని చిన్న అటవీ ప్రాంతానికే పరిమితమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ఆదివాసీల రక్షణకు ప్రాణాలు పణంగా పెడుతున్న గార్డియన్లు..

అమెజాన్ అడవులను కాపాడేందుకు స్థానిక గుఅజాజారా ఆదివాసీలు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పోరాడుతున్నారు. వీరిని 'ఫారెస్ట్ గార్డియన్స్' (ఖీశీతీవర్ +ఱుతీఎఱుఅం)గా పిలుస్తారు. అక్రమ కలప వ్యాపారులు, పశుపోషకుల చొరబాట్లను అడ్డుకోవడం వీరి ప్రధాన లక్ష్యం. అయితే ఈ పోరాటం వారికి ప్రాణసంకటంగా మారింది.2019 నవంబర్‌లో ఫారెస్ట్ గార్డియన్ పౌలో పౌలినో గుఅజాజారా హత్యకు గురయ్యారు. మరో గార్డియన్ లార్సియో గుఅజాజారా కాల్పుల్లో గాయపడినా ప్రాణాలతో బయటపడ్డారు. అక్రమ కలప వ్యాపారుల దాడుల నేపథ్యంలో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. అడవులను, ఆదివాసీల భూహక్కులను కాపాడేందుకు ముందుకొచ్చిన వారికే రక్షణ లేకపోవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.

అరరిబోయా ఆదివాసీ భూభాగానికి బ్రెజిల్ ప్రభుత్వం 1990లో అధికారిక గుర్తింపు ఇచ్చింది. సుమారు 4.13 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంతం అవా, గుఅజాజారా ఆదివాసీలకు కీలక ఆవాసం. అయినప్పటికీ అక్రమ కలప నరికివేతలు, అనధికార పశుపోషణ, భూవివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి ఈ చొరబాట్లను అడ్డుకునేందుకు 2025 ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ మధ్య బ్రెజిల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆ సమయంలో 12 కిలోమీటర్లకు పైగా అక్రమ కంచెలను తొలగించి, 243 ఘనపు మీటర్ల కలపను స్వాధీనం చేసుకున్నట్లు ప్రభుత్వ నివేదికలో వెల్లడైంది. అయినప్పటికీ అక్రమణల సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని తాజా పరిణామాలు సూచిస్తున్నాయి.

ప్రభుత్వానికి ముందున్న అసలు సవాలు ఇదే!

అవా తెగ ప్రజల విషయంలో బ్రెజిల్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సాధారణ రక్షణ చర్యలకు భిన్నంగా ఉంటుంది. బయటి ప్రపంచంతో సంబంధాలు లేని ఆదివాసీలను బలవంతంగా సంప్రదించడం కాకుండా, వారి ఏకాంత జీవన హక్కును గౌరవించాలి. అదే సమయంలో వారి భూభాగాల్లోకి అక్రమంగా చొరబడే వ్యక్తులను అడ్డుకోవాలి. ఈ బాధ్యతను నిర్వహించాల్సిన ఫునాయ్ (ఖీబఱుఅ) సంస్థ తాజాగా కీలక చర్యలు చేపట్టింది. వీడియోలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని పరిశీలించడంతోపాటు, ఆరోగ్యపరమైన ప్రమాదాలను ఎదుర్కొనేందుకు ప్రత్యేక సమన్వయ కేంద్రం ఏర్పాటు చేసింది. ఫునాయ్ సిబ్బందితో పాటు ఆదివాసీ ఆరోగ్య కార్యకర్తలు కూడా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిచయాలు మరింత పెరిగినా, వ్యాధుల వ్యాప్తి వంటి సమస్యలు తలెత్తినా స్పందించేందుకు ముందస్తు ప్రణాళికను అమలు చేస్తున్నారు. అయితే ప్రభుత్వ విధానం మాత్రం అవా ప్రజలను బలవంతంగా బయటి ప్రపంచంతో కలవడం కాదని అధికారులు స్పష్టం చేశారు.

ప్రపంచంలోనే అత్యంత ప్రమాదంలో ఉన్న తెగల్లో ఒకటి..

అవా తెగను ప్రపంచంలో అత్యంత ప్రమాదంలో ఉన్న ఆదివాసీ సమూహాల్లో ఒకటిగా హక్కుల సంఘాలు పేర్కొంటున్నాయి. వీరిలో కొందరు ఇతర గ్రామాల్లో స్థిరపడి బయటి ప్రపంచంతో సంబంధాలు కొనసాగిస్తుండగా, మరికొందరు స్వచ్ఛంద ఏకాంత జీవనాన్ని ఎంచుకున్నారు. వీరి భాష, సంస్కృతి, వేట పద్ధతులు, ప్రకృతితో ముడిపడిన జీవన విధానం ప్రత్యేకమైనవి. అడవులు నాశనమైతే వీరి జీవన విధానం కూడా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. సర్వైవల్ ఇంటర్నేషనల్ అంచనాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 196 గుర్తించిన సంప్రదింపులకు దూరంగా ఉండే ఆదివాసీ సమూహాల్లో 124 బ్రెజిల్‌లోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో అమెజాన్ అడవుల పరిరక్షణ కేవలం పర్యావరణ సమస్య మాత్రమే కాదు.. మానవ హక్కులు, ఆదివాసీల ఉనికికి సంబంధించిన అంశం కూడా.

అడవులు మిగిలితేనే.. ఆదివాసీలు మిగులుతారు!

అమెజాన్ అడవుల పరిరక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నాయి. కానీ అడవులను కాపాడుతున్న ఆదివాసీలకే రక్షణ లేకపోతే ఆ కార్యక్రమాల ప్రయోజనం ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అడవులపై ఆధిపత్యం కోసం పోరాడుతున్న మాఫియా ముఠాలను కట్టడి చేయడం, అక్రమ కలప వ్యాపారాన్ని అడ్డుకోవడం, భూఆక్రమణలను తొలగించడం ప్రభుత్వాల ముందున్న తక్షణ కర్తవ్యాలు. ఆదివాసీలను బలవంతంగా ఆధునిక సమాజంలోకి తీసుకురావడం వారి హక్కులకు విరుద్ధం. వారు కోరుకున్న విధంగా జీవించే స్వేచ్ఛను కాపాడాలి. అదే సమయంలో వారి ఆహారం, ఆరోగ్యం, ఆవాసాలకు ముప్పు కలిగించే అక్రమ చొరబాట్లను అడ్డుకోవాలి. ఆహారం కోసం అడవి దాటి వచ్చిన 20 మంది అవా ప్రజల ఘటన ప్రపంచానికి ఇస్తున్న సందేశం ఒక్కటే.. అడవులను కాపాడలేకపోతే.. అక్కడి ఆదివాసీల ఉనికిని కూడా కాపాడలేం.

రాప్తాడు బాలిక ఒక ఫైటర్.. త్వరలోనే కోలుకుని వస్తుంది:

రాప్తాడులో జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడి బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక ఆరోగ్యంపై రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా సమీక్షించారు. ఉండవల్లిలోని తన నివాసం నుంచి మణిపాల్ ఆసుపత్రి వైద్యులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. బాలిక ఆరోగ్య పరిస్థితి, ప్రస్తుతం అందుతున్న వైద్యం, కోలుకుంటున్న తీరు, డిశ్చార్జ్ అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. బాలిక ఆరోగ్యంలో గణనీయమైన మార్పు కనిపిస్తోందని తెలిపారు. ప్రస్తుతం వెంటిలేటర్ సాయం లేకుండానే శ్వాస తీసుకుంటోందని, ఆక్సిజన్ స్థాయిలు నిలకడగా ఉన్నాయని వివరించారు. నోటి ద్వారా ఆహారం తీసుకుంటోందని, ప్రధాన గాయాలు మానిపోవడంతో కుట్లు కూడా తొలగించామని చెప్పారు. ప్రస్తుతం ఇతరుల సహాయంతో నడుస్తోందని, గతంతో పోలిస్తే ఎక్కువ అడుగులు వేయగలుగుతోందని పేర్కొన్నారు. కుడిచేత్తో నీళ్ల గ్లాసు పట్టుకుంటోందని, పెన్ను పట్టుకుని రాసేందుకు అవసరమైన శిక్షణ కూడా ఇస్తున్నామని తెలిపారు. గతంలో జరిగిన విషయాలను గుర్తుచేసుకుంటోందని, రెండు రోజుల క్రితం నవ్వమని అడిగితే నవ్విందని వైద్యులు వివరించారు. బాలికలో ఆత్మవిశ్వాసం పెరుగుతోందని, త్వరలోనే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని వైద్య బృందం వెల్లడించింది. వైద్యుల మాటలపై మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. "ఆ చిన్నారి నిజమైన ఫైటర్. ప్రాణాలతో ధైర్యంగా పోరాడి ఇప్పుడు వేగంగా కోలుకుంటోంది. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినంత మాత్రాన మా బాధ్యత తీరిపోదు. ఆ అమ్మాయి మన బిడ్డ. తను శారీరకంగా, మానసికంగా పూర్తిగా కోలుకుని సాధారణ జీవితాన్ని గడిపే వరకు ఆ కుటుంబానికి పూర్తి అండగా ఉంటాం" అని మంత్రి స్పష్టం చేశారు. చిన్న వయసులోనే తీవ్రమైన గాయాన్ని ఎదుర్కొన్న ఆ బిడ్డకు వైద్యంతో పాటు మానసిక ధైర్యం, ఆప్యాయత ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. డిశ్చార్జ్ తర్వాత కూడా బాలిక సంరక్షణలో ఎలాంటి లోటు రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు, వైద్యులకు లోకేశ్ దిశానిర్దేశం చేశారు. స్థానికంగా మానసిక వైద్య నిపుణుడిని అందుబాటులో ఉంచడంతో పాటు, అనంతపురం సర్వజన ఆసుపత్రి సహకారంతో పునరావాస చికిత్స కోసం ప్రత్యేక థెరపిస్ట్‌ను నియమించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో అవసరమయ్యే ఆర్థోపెడిక్ చికిత్స, ఫిజియోథెరపీ, తదుపరి శస్త్రచికిత్సలపై పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని మణిపాల్ వైద్యులకు సూచించారు. ఇంటి వద్ద ఇన్ఫెక్షన్లు సోకకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు అహర్నిశలు శ్రమించిన మణిపాల్ ఆసుపత్రి వైద్యులకు మంత్రి లోకేశ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఘటన జరిగిన వెంటనే అనంతపురంలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందించిన వైద్యుల సేవలను కూడా ఆయన కొనియాడారు. బృందంలోని ఒక వైద్యుడు బాలికతో తెలుగులో మాట్లాడుతూ ధైర్యం నింపుతున్నారని వైద్యులు తెలపగా.. బాలిక ఆరోగ్యం మెరుగుపడుతుండటంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ, మొదటి నుంచీ అండగా నిలుస్తున్న మంత్రి లోకేశ్ కు ధన్యవాదాలు తెలిపారు.

అక్వాన్ తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అక్వాన్ తుఫాన్ ప్రభావంతో జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయం బుధవారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేసింది. పంట చేతికొచ్చే సమయంలో రైతులు ధాన్యం తడవకుండా వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. ధాన్యంపై పరదాలు కప్పడం, సురక్షిత ప్రాంతాలకు తరలించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కూడా అధికారులు తగిన రక్షణ ఏర్పాట్లు చేయాలని కోరారు.మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దని, తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. వంశధార, నాగావళి నదులతో పాటు వాటి పరివాహక ప్రాంతాలు, లోతట్టు గ్రామాల ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని కోరారు. నదుల్లో నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు సూచించినప్పుడు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని తెలిపారు.

జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ నేతృత్వంలో రెవెన్యూ, వ్యవసాయ, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్, మత్స్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కేంద్ర మంత్రి కోరారు. తీరప్రాంత, లోతట్టు, నదీ పరివాహక గ్రామాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టడంతో పాటు పునరావాస కేంద్రాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రజలు అధికారిక వాతావరణ హెచ్చరికలను పాటించాలని, వదంతులను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు.

పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమిదే విజయం: పల్లా

పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని పిలుపు
ఈవీఎంలు లేదా బ్యాలెట్ ఏదైనా ప్రజా మద్దతు కూటమి వైపే ఉందన్న నేతలు
కేంద్రం, రాష్ట్రం, స్థానిక సంస్థలతో ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ లక్ష్యం
రెబల్ అభ్యర్థులు లేకుండా మూడు పార్టీల సమన్వయంతో అభ్యర్థుల ఎంపిక
మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో కూటమి నేతల ఉమ్మడి మీడియా సమావేశం

రాష్ట్రంలో రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి బలపరిచిన అభ్యర్థులదే విజయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో కూటమి పార్టీల ఉమ్మడి మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పల్లా శ్రీనివాసరావుతో పాటు మంత్రి, జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పీఏసీ) ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఎన్నికలు ఈవీఎంల ద్వారా జరిగినా లేదా బ్యాలెట్ పేపర్ పద్ధతిలో జరిగినా ప్రజల మద్దతు ఎల్లప్పుడూ కూటమి వైపే ఉంటుందని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో ప్రజలు కూటమికి స్పష్టమైన తీర్పు ఇచ్చారని గుర్తుచేశారు. ఈ ఫలితాలు కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న బలమైన నమ్మకాన్ని పునరుద్ఘాటించాయని, అదే విజయ స్ఫూర్తిని రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కొనసాగించాలని ప్రజలను కోరారు. ఎచప్రస్తుతం రాష్ట్రంలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో డబుల్ ఇంజిన్ పాలన సాగుతోందని, స్థానిక సంస్థల్లోనూ కూటమికి విజయం చేకూర్చితే 'ట్రిపుల్ ఇంజిన్ సర్కార్' ఏర్పాటవుతుందని ఆయన తెలిపారు. దీని ద్వారా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు గ్రామస్థాయి వరకు వేగంగా, సమర్థవంతంగా చేరువవుతాయని వివరించారు. కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తోందని, బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా సామాజిక న్యాయాన్ని చేతల్లో చూపించామని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలు, నీటి ఎద్దడి వంటి అనేక ప్రతికూల పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. గత వైసీపీ పాలనలో ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా సాగలేదని ఆయన ఆరోపించారు. పులివెందుల వంటి ప్రాంతాల్లో సైతం దశాబ్దాల తర్వాత ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యానికి పట్టం కట్టారని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికల వ్యూహంపై మాట్లాడుతూ, సర్పంచ్ ఎన్నికల్లో అధికారికంగా పార్టీ గుర్తులు ఉండవని, అందువల్ల టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ, మండల స్థాయిలో విస్తృతంగా చర్చలు జరిపి, ప్రజాదరణ మరియు సమర్థత కలిగిన అభ్యర్థులను బరిలోకి దించుతామన్నారు. ఎక్కడా రెబల్ అభ్యర్థులు లేకుండా చూసుకోవడం ద్వారా వంద శాతం ఫలితాలు సాధించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తలు వ్యక్తిగత అభిప్రాయాల కంటే కూటమి ఐక్యతను, విజయ భావనను దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని సూచించారు.

రాబోయే 23 స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమిని ఆశీర్వదించండి

కూటమి పార్టీలతో జనసేన శ్రేణులు ఐక్యంగా పనిచేస్తున్నాయని వెల్లడి
రాబోయే 23 మున్సిపాలిటీల్లోనూ కూటమిని గెలిపించాలని పిలుపు
యువ నాయకత్వానికి కూటమి పార్టీలు పెద్దపీట వేస్తున్నాయన్న నాదెండ్ల
మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో కూటమి నేతల సంయుక్త ప్రెస్ మీట్

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కూటమి పార్టీల అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించడం పట్ల రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ హర్షం వ్యక్తం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే మరోసారి ప్రజలు కూటమి పక్షాన స్పష్టమైన తీర్పు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కూడా పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి సర్కారు పనిచేస్తోందని పునరుద్ఘాటించారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన స్ఫూర్తిని ముమ్ముందూ కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. త్వరలో జరగనున్న 23 పట్టణ స్థానిక సంస్థలు, అలాగే పంచాయతీ ఎన్నికల్లోనూ ఇదే తరహాలో ప్రజలు కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్తు, యువత ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి పార్టీలన్నీ పూర్తి ఐక్యతతో ముందుకు సాగుతున్నాయని చెప్పారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో జరిగిన విధ్వంసం, అవినీతితో ప్రజలు విసిగిపోయారని, కూటమి ప్రభుత్వ ఏర్పాటు తర్వాత స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య వాతావరణం నెలకొందని తెలిపారు. గ్రామాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించే ప్రజలు ఈ స్థానిక ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టారని ఆయన స్పష్టం చేశారు. కూటమి ఐక్యతను చాటేలా క్షేత్రస్థాయిలో జనసేన శ్రేణులు అంకితభావంతో పనిచేస్తున్నాయని నాదెండ్ల మనోహర్ తెలిపారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ఎన్డీయే అభ్యర్థులు ఎక్కడ పోటీ చేసినా, వారి గెలుపు కోసం జనసేన నాయకులు, కార్యకర్తలు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో కూటమి పార్టీలు ఉమ్మడిగా యువ నాయకత్వానికి పెద్దపీట వేశాయని, వినూత్న ఆలోచనలతో ప్రజాసేవలోకి వస్తున్న యువతకు విస్తృతంగా అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. ప్రజలు సైతం ఈ యువ నాయకత్వాన్ని ఆదరించడం శుభపరిణామమని అన్నారు.

స్థానిక ఎన్నికల్లోనూ గెలుపే లక్ష్యం

కూటమి పొత్తు ధర్మాన్ని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

ప్రజలకు వాస్తవాలు వివరించాలి రాజకీయ ప్రత్యర్థుల తీరుపై చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. తల్లి, చెల్లిని అగౌరవపరిచేవారు రాజకీయ ముసుగులో ఉన్నారని వ్యాఖ్యానించారు. సొంత చెల్లి వ్యక్తిత్వాన్ని కించపరిచే వారు రాజకీయాలకు అనర్హులని అన్నారు. ఇలాంటి అంశాలపై ప్రజలకు వాస్తవాలు అర్థమయ్యేలా వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

ఓటమికి కారణాలు విశ్లేషిస్తా స్థానిక ఎన్నికల్లో ప్రతి వార్డునూ కీలకంగా తీసుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఏ ఒక్క వార్డులో ఓటమి ఎదురైనా అందుకు గల కారణాలను విశ్లేషిస్తానని హెచ్చరించారు. గెలుపే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలని, పార్టీ ఐక్యతను కాపాడుకుంటూ కూటమి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

చెక్ బౌన్స్ కేసులో నిర్మాత బండ్ల గణేశ్‌కు ఏడాది జైలు శిక్ష

చెక్ బౌన్స్ కేసులో ఆయనకు ఒంగోలు కోర్టు ఏడాది సాధారణ జైలు శిక్ష విధించింది. శిక్షతో పాటు రూ. 95 లక్షల భారీ జరిమానా విధిస్తూ న్యాయమూర్తి కీలక తీర్పు వెలువరించారు. పూర్తి వివరాల్లోకి వెళితే... ఆర్థిక లావాదేవీలకు సంబంధించి జెట్టి వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి బండ్ల గణేశ్ తన నిర్మాణ సంస్థ 'పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్స్' పేరిట రూ. 95 లక్షల విలువైన చెక్ ఇచ్చారు. అయితే, బ్యాంక్ ఖాతాలో సరిపడా నిధులు లేకపోవడంతో ఆ చెక్ బౌన్స్ అయింది. నగదు చెల్లింపు విషయంలో న్యాయం జరగకపోవడంతో బాధితుడు ఒంగోలు కోర్టును ఆశ్రయించారు. ఈ కేసుపై న్యాయస్థానంలో సుదీర్ఘంగా విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం, నేరం రుజువు కావడంతో కోర్టు బండ్ల గణేశ్‌ను దోషిగా తేల్చింది. ఆయనకు ఏడాది సాధారణ జైలు శిక్షతో పాటు రూ. 95 లక్షల జరిమానా విధించింది. జరిమానా మొత్తంతో పాటు, ఈ కేసు విచారణ నిమిత్తం బాధితుడికి అయిన కోర్టు ఖర్చులను కూడా బండ్ల గణేశే పూర్తిగా భరించాలని న్యాయమూర్తి స్పష్టం చేశారు. గతంలోనూ పలు చెక్ బౌన్స్ కేసుల్లో బండ్ల గణేశ్‌కు న్యాయస్థానాలు జైలు శిక్షలు విధించగా, ఆయన పైకోర్టుల్లో అప్పీల్‌కు వెళ్లిన సంగతి తెలిసిందే.

గత ఆంధ్ర పాలకుల కంటే రేవంత్ రెడ్డి వల్లే తెలంగాణకు ఎక్కువ నష్టం జరుగుతోంది: కేటీఆర్

తెలంగాణ సాగునీటి, తాగునీటి ప్రయోజనాలను దెబ్బతీసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ... నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి దాదాపు 90 టీఎంసీల కృష్ణా నది నీటిని మళ్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఈ ప్రక్రియకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరోక్ష సహకారం ఉంటోందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీరు వల్ల తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతోందని ఆయన విమర్శించారు

రామోజీ జయంతికి రాష్ట్ర పండుగ హోదా..

ఎన్టీఆర్‌కు అవమానం కాదా?

సోనియా ఆత్మకథ పేరుతో జగన్‌పై విషప్రచారం..
చంద్రబాబుతో షర్మిల సాన్నిహిత్యంపై ప్రశ్నిస్తే బూతులా?
టీడీపీ రాజకీయాలపై వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి ఘాటు విమర్శలు

ఖాజీపేట (నంది పత్రిక) నవంబర్ 18ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోసం ప్రాణత్యాగాలు చేసిన అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు, టంగుటూరి ప్రకాశం పంతులు వంటి మహనీయుల జయంతులకు రాష్ట్ర పండుగ హోదా కల్పించకుండా, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌ను అవమానించేలా వ్యవహరించిన ఈనాడు అధిపతి రామోజీరావు జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం ఏమిటని చంద్రబాబు ప్రభుత్వాన్ని వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి నిలదీశారు. ఖాజీపేట మండలం దుంపలగట్టు గ్రామం లో తన స్వగృహం లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఇది శృతి మించిన గౌరవమని, రాష్ట్ర ప్రజల మనోభావాలను పక్కనపెట్టి రాజకీయ అనుకూలతలకు పెద్దపీట వేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈనాడు ప్రజల కోసం నడిచిందా.. తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు రాజకీయ ప్రయోజనాల కోసం నడిచిందా అని ప్రశ్నించారు. ఈనాడు పత్రిక విధానాలను గతంలో ఎన్టీఆర్, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి, చిరంజీవి వంటి నేతలతో పాటు బీజేపీ, కమ్యూనిస్టు పార్టీలు, చివరకు మావోయిస్టులు సైతం వ్యతిరేకించారని గుర్తుచేశారు. అలాంటి వ్యక్తి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం ప్రపంచంలో ఎనిమిదో వింత అని ఎద్దేవా చేశారు. ఎన్టీఆర్ పేరును జిల్లాకు పెట్టిన వైఎస్ జగన్‌పై విషం చిమ్మడమే టీడీపీ నేతల రాజకీయ అజెండాగా మారిందని విమర్శించారు. ఎన్టీఆర్‌పై గతంలో అసభ్యకరమైన, జుగుప్సాకరమైన కార్టూన్లు ప్రచురించిన శ్రీధర్ వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ.. అలాంటి కార్టూన్ల వెనుక చంద్రబాబు సలహా ఉందా? ఇదే ఎన్టీఆర్‌కు టీడీపీ ఇస్తున్న గౌరవమా? అంటూ ప్రశ్నించారు. ఎన్టీఆర్ అభిమానులను అవమానించే చర్యలను సమర్థించుకుంటూ ఆయన పేరును రాజకీయంగా వాడుకోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ఆత్మకథ బిలాంగింగ్ పేరుతో వైఎస్ జగన్‌పై టీడీపీ సోషల్ మీడియా చేస్తున్న ప్రచారాన్ని రెడ్యం తీవ్రంగా ఖండించారు. ఆత్మకథలో జగన్ ప్రస్తావన లేని అంశాలను సైతం వక్రీకరించి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన కుమారుడి అవినీతిపై సోనియా వద్ద హెచ్చరించారని, జగన్ తనను ముఖ్యమంత్రిని చేయాలని రాయబారం పంపారని ప్రచారం చేయడం రాజకీయ విషప్రచారమేనని ఆరోపించారు. ఆధారాలు లేని కథనాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. దమ్ము, ధైర్యం, నీతి, నిజాయితీ ఉంటే సోనియా ఆత్మకథలో జగన్‌కు వ్యతిరేకంగా రాసిన అంశాలను నిరూపించాలని సవాల్ విసిరారు. నిరూపించలేకపోతే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబుతో షర్మిల సాన్నిహిత్యంపై రాజకీయంగా ప్రశ్నిస్తే రాద్ధాంతం చేయడం, విమర్శకులపై బూతులు ప్రయోగించడం ఏమిటని రెడ్యం మండిపడ్డారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంపై రాజకీయ విమర్శలు చేసిన చంద్రబాబుతో షర్మిల సత్సంబంధాలు కొనసాగిస్తుంటే దానిపై రాజకీయ చర్చ జరగడం సహజమని పేర్కొన్నారు. ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా వ్యక్తిగత దూషణలకు దిగడం, వైఎస్ జగన్‌పై, సాక్షి పత్రికపై విషప్రచారం చేయడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.వైఎస్ కుటుంబాన్ని అవమానించారని ఆరోపిస్తున్న రాజకీయ నాయకులతో షర్మిల సన్నిహితంగా వ్యవహరిస్తున్న అంశంపై ప్రశ్నిస్తే దానిని తప్పుగా చిత్రీకరించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. రాజకీయ విమర్శలకు రాజకీయ సమాధానం ఇవ్వకుండా వ్యక్తిత్వ దూషణలకు దిగడం ప్రజాస్వామ్య రాజకీయాలకు తగదన్నారు. వైఎస్ జగన్‌పై అసత్య ప్రచారాలు, వ్యక్తిగత విమర్శలు కొనసాగిస్తే వైఎస్ కుటుంబ అభిమానులు, రాష్ట్ర ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు తగిన సమాధానం చెబుతారని రెడ్యం వెంకట సుబ్బారెడ్డి తీవ్ర హెచ్చరిక చేశారు.



చిన్నారుల సేవా స్ఫూర్తికి సేవా రత్న పురస్కారాలు

విద్యార్థులను అభినందించిన శ్రీ సాయి తేజ హైస్కూల్ కరస్పాండెంట్ ఎస్. రాజేశ్వరి



ఖాజీపేట (నంది పత్రిక), నవంబర్ 18 నెల్లూరు జిల్లా కోట మండలం చెందోడు గ్రామం విద్యానగర్ పోస్టు పరిధిలోని మండల పరిషత్ పాఠశాలలో నవంబర్ 15న ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో శ్రీ సాయి తేజ హైస్కూల్‌కు చెందిన ఒకటో తరగతి విద్యార్థులు సేవా రత్న పురస్కారాలు అందుకున్నారు. చిన్న వయస్సులోనే సేవా భావాన్ని అలవర్చుకున్న ఈ చిన్నారులు తమ తల్లిదండ్రులు ఇచ్చే డబ్బులో కొంత మొత్తాన్ని ప్రతి నెలా హుండీలో పొదుపు చేస్తున్నారు. ఇలా సేకరించిన మొత్తాన్ని పేదలకు సహాయం చేసేందుకు వినియోగిస్తున్నారు. చిన్నారుల సేవా కార్యక్రమాలను గుర్తించిన ఎం.వి. రావు ఫౌండేషన్ నిర్వాహకులు ఫౌండేషన్ చైర్మన్ లీలా మోహన్ కృష్ణ చేతుల మీదుగా వారికి సేవా రత్న పురస్కారాలను అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీ సాయి తేజ హైస్కూల్ కరస్పాండెంట్ ఎస్. రాజేశ్వరి, ప్రధానోపాధ్యాయులు ఎస్. మదీనా భాష విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. చిన్న వయస్సులోనే పేదలకు సహాయం చేయాలనే గొప్ప ఆలోచన కలిగి ఉండటం అభినందనీయమని, ఇతర విద్యార్థులకు కూడా వీరు ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామదుర్గం గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

స్వతంత్ర సర్పంచ్‌అభ్యర్థి కాకర్ల బాలమ్మ



నంది పత్రిక ఆదోని ప్రతినిధి ఆలూరు నియోజకవర్గం లోని రామదుర్గం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కాకర్ల బాలమ్మ విలేకరులతో మాట్లాడుతూ రామదుర్గం గ్రామశీ అభివృద్ధి మా లక్ష్యం అని ఆమె అన్నారు ఆమె మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సమస్య ఉండకూడదని 2017వ సంవత్సరం దాదాపు 35 లక్షలు రూపాయలతో ఊర్లో నడిబొడ్డున వాటర్ ట్యాంకు మా కుటుంబం కట్టించడం జరిగిందన్నారు.అలాగే గ్రామంలోఅనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించడానికి నేను స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఆమె అన్నారు నన్ను సర్పంచ్ గెలిపిస్తే గ్రామంలో ఉండే ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందిస్తామని అలాగే గ్రామంలో చీకటి లేకుండా వెలిగే లక్ష్యంగా గ్రామంలో సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు అలాగే మా గ్రామంలో దాదాపు 80% ప్రజలు వ్యవసాయదారులు వారు పొలం పనులు నిమిత్తం పొలాలకు వెళ్లాలంటే ఏ దారి అయినా చూసుకోండి నరకమే అనుభవిస్తున్నారు ఆ నరకాన్ని నేను దృష్టిలో పెట్టుకొని మెరుగైన రహదారులకు చేపట్టమన్నారు అలాగే పిల్లలకు ఉచితంగా పుస్తకాలు అందజేసి వాళ్లను విద్యావంతులు చేయడమే నా లక్ష్యం అన్నారు అలాగే గ్రామంలో ఎక్కడ చూసినా పచ్చని గ్రామంగా ఉండాలి పరిశుభ్రత ఉండాలి అన్నారు మా నిదానం ఒకటే న్యాయం మా నినాదం శాంతి మా మార్గం అని నినాదంతో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం అభివృద్ధి మా లక్ష్యం ప్రజాసేవే మా లక్ష్యం అందుకోసం ఒకసారి ఓటర్లు ఆలోచించేసి మీ ఓటును మాకు వేసి వేయించి గెలిపించాలని ఆమె ఓటర్లు కోరారు

పొగాకు వినియోగంతో కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన





యువత పొగాకు వ్యసనానికి దూరంగా ఉండాలి: డాక్టర్ ఆరవ ఇళయ రాణి

ఖాజీపేట (నంది పత్రిక)నవంబర్ 18 పొగాకు రహిత యువత ప్రచార కార్యక్రమంలో భాగంగా ఖాజీపేటలోని రవీంద్ర ఎడ్యుకేషన్స్ శ్రీ వెంకటేశ్వర సొసైటీ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పొగాకు వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆరవ ఇళయ రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ యువతలో పొగాకు వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం పొగాకు రహిత యువత ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిగరెట్లు, బీడీలు, ఖైనీ, గుట్కా, జర్దా వంటి పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు తలెత్తుతాయని వివరించారు. చిన్న వయస్సులోనే పొగాకు అలవాటుకు బానిసలైతే భవిష్యత్తులో తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు పొగాకు వల్ల కలిగే ఆరోగ్య, ఆర్థిక, సామాజిక నష్టాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధమని, విద్యాసంస్థల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలు నిషేధమని, 18 సంవత్సరాల లోపు వారికి పొగాకు ఉత్పత్తులు విక్రయించరాదని వివరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు

ఈ ప్రచారంలో భాగస్వాములై యువతను పొగాకు వ్యసనానికి దూరంగా ఉంచేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి. నాగభూషణం, సూపర్‌వైజర్ బి. కృష్ణప్రియ, ప్రిన్సిపాల్ శోభన్ బాబు, బి. పార్వతి భాను, రామలక్ష్మమ్మ, టొబాకో కౌన్సిలర్ ఐ. సుమలత, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం బ్యూలా, ఆశా కార్యకర్తలు దేవి, వరలక్ష్మి, విజయకుమారి, సరళ, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

నన్ను గెలిపిస్తే రామదుర్గంలో కళ్యాణమఠం కట్టిస్తా

రామదుర్గం స్వతంత్ర అభ్యర్థి విజయ్(టైలర్)



ఆలూరు నియోజకవర్గం లోని రామదుర్గం స్వతంత్ర అభ్యర్థి గా ఉప్పర విజయ్ టైలర్ నామినేషన్ వేయడం జరిగిందన్నారు విజయ్ మాట్లాడుతూ నాకు ఒకసారి ఆలోచన చేసి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయి త్రాగనిటీ వీధి దీపాలు డ్రైనేజీలు సిసి రోడ్లు మరి ఏమైనా సమస్యలు ఉంటే వాటి తీర్చడానికి సిద్ధంగా ఉన్నానని అందుకోసం మీ అమూల్యమైన ఓటును మాకు వేసి వేయించి గెలిపించాలని కోరుతున్నాను అన్నారు అలాగే గ్రామంలో ప్రధానమైన రోడ్డు రెండున్నర కిలోమీటర్లు అద్వానంగా ఉందని దాన్ని కూడా వేయిస్తామని ఆయన అన్నారు ఆయన మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే ఎల్లవేళలా మీ వెంట ఉండి మీ సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు అందుకోసం ప్రజల కోసం గ్రామంలో ఏవైనా శుభకార్యాలు జరిగితే రామదుర్గంలో ఒక కళ్యాణమఠం కూడా లేదు అందుకోసం నా నిర్ణయం రామదుర్గంలో నన్ను గెలిపిస్తే తప్పకుండా కళ్యాణ్ మఠం కట్టిస్తానని ఆయన అన్నారు

ఉద్యాన పంటలతో పాటు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై రైతులు దృష్టి సారించాలి



డ్రాగన్ ఫ్రూట్ సాగుతో పాటు సోలార్ కోల్డ్ రూమ్, సోలార్ డ్రైయర్లను సద్వినియోగం చేసుకోవాలి
పంటల నిల్వ, ప్రాసెసింగ్, మార్కెటింగ్, బ్రాండింగ్ ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశం
రైతులకు ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్న రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
శాంతినగరం గ్రామంలోని ఆర్.కె. నేచర్ ఫార్మ్‌ను సందర్శించి పంటల సాగు, యంత్ర పరికరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

ఆళ్లగడ్డ/నంద్యాల, నవంబర్ 18(నంది పత్రిక):- జిల్లాలో ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులు సంప్రదాయ సాగు విధానాలతో పాటు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, పంటల నిల్వ, ప్రాసెసింగ్, మార్కెటింగ్, బ్రాండింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా పంటలకు అదనపు విలువ కల్పించి, రైతులు మరింత మెరుగైన ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. బుధవారం ఆళ్లగడ్డ మండలం శాంతినగరం గ్రామంలోని ఆర్.కె. నేచర్ ఫార్మ్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ పంటను, ఉద్యాన శాఖ ద్వారా రైతులు ఆర్. లక్ష్మీ శ్రావణి, ఆర్. నాగపద్మలతలకు సబ్సిడీపై అందించిన సోలార్ కోల్డ్ రూమ్, సోలార్ డ్రైయర్ యూనిట్లను పరిశీలించారు. డ్రాగన్ ఫ్రూట్‌తో పాటు ఇతర పండ్లను నిల్వ చేసుకునేందుకు ఏర్పాటు చేసిన సోలార్ కోల్డ్ రూమ్ పనితీరును, పండ్లు, కూరగాయలను ఎండబెట్టి విలువ ఆధారిత ఉత్పత్తులుగా తయారు చేసేందుకు ఉపయోగించే సోలార్ డ్రైయర్ల వినియోగాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ పరికరాల ద్వారా రైతులకు కలుగుతున్న ప్రయోజనాలను సంబంధిత రైతులను అడిగి తెలుసుకున్నారు. డ్రాగన్ ఫ్రూట్ సాగులో నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, పంట నిర్వహణ, సాగు ఖర్చులు, దిగుబడి, మార్కెటింగ్ తదితర అంశాలపై వివరాలను కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు. పంట ఉత్పత్తులను నిల్వ చేసుకోవడం, అవసరమైన ప్రాసెసింగ్ చేయడం ద్వారా మార్కెట్‌లో మెరుగైన ధరలు పొందే అవకాశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులందరూ తమ వ్యవసాయ క్షేత్రాల్లో అందుబాటులో ఉన్న అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పండ్లు, కూరగాయలను కేవలం పంట ఉత్పత్తులుగానే విక్రయించకుండా, వాటిని నిల్వ చేసి, విలువ ఆధారిత ఉత్పత్తులుగా తయారు చేసి, సరైన మార్కెటింగ్, బ్రాండింగ్ ద్వారా అధిక ఆదాయం పొందేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రైతుల ఆదాయాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్న సబ్సిడీ పథకాలు, ఆధునిక పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం, నూతన సాగు పద్ధతులు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై అవగాహన పెంపొందించుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి యు. నాగరాజు, డివిజన్ ఏడి అగ్రికల్చర్ విజయశేఖర్, ఆళ్లగడ్డ వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి, ఉద్యాన అధికారి దస్తగిరి, రైతులు పాల్గొన్నారు.



కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

విద్యుత్ రంగ ప్రైవేటీకరణను విరమించుకోవాలి
చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ఖాజీపేట నంది పత్రిక నవంబర్ 18: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, విద్యుత్ రంగ ప్రైవేటీకరణ ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో నిర్వహించనున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బద్వేల్ సబ్ డివిజన్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఆవిష్కరించారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఏపీ ఎస్పీడీసీఎల్ డిస్కం అధ్యక్షుడు బి. నాయబ్ రసూల్, డిస్కం సహాయ కార్యదర్శి నాగరాజు, మైదుకూరు డివిజన్ ట్రెజరర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోట్లాది మంది కార్మికులు, ఉద్యోగులు దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని విమర్శించారు. వాటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలపై ఆర్థిక భారం మోపే విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణతో పాటు స్మార్ట్ మీటర్ల విధానాన్ని నిలిపివేయాలని కోరారు. కార్మికులందరికీ చట్టబద్ధమైన కనీస వేతనం, సామాజిక భద్రత, శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో కార్మికులు, విద్యుత్ ఉద్యోగులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని పీఆర్సీ ప్రకటించాలని, డీఏ విడుదల చేయాలని, నూతన నియామకాలు చేపట్టాలని, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. టాటా ఏఐజీ పాలసీని రద్దు చేసి, దాని స్థానంలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు డివిజన్ నాయకులు సుబ్బారావు, జీవి సుబ్బయ్య, శివరాం కుమార్, చిన్ని కృష్ణ, అబ్దుల్ వల్లి, పెంచలయ్య, ప్రశాంత్, దినేష్ రెడ్డి, మల్లికార్జున, ఆదినారాయణ పాల్గొన్నారు.



రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడ పోటీల్లో పథకాలు సాధించిన క్రీడాకారులకు ఘన సన్మానం

క్రీడాకారులను సన్మానించిన గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి



నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 18 (నంది పత్రిక) జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి లో నిర్వహించిన క్రీడా పోటీల్లో సత్తా చాటి విజేతలుగా నిలిచి పథకాలు సాధించిన క్రీడాకారులను గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి ఘనంగా సత్కరించారు. నంద్యాల జిల్లా బాబా నగర్ సమీపంలోని గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో ఎస్ జీఎఫ్, వివిధ క్రీడా అసోసియేషన్లు నిర్వహించిన బాల బ్యాడ్మింటన్, పుట బాల, హ్యాండ్ బాల్, సాఫ్ట్ బాల్, బేస్ బాల్, బాస్కెట్ బాల్, తైక్వాండో, చెస్, ఫెన్సింగ్, క్రికెట్, అథ్లెటిక్స్, పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను సన్మానించారు. ఈ సందర్భంగా షేక్షావలి రెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ క్రీడా పోటీల్లో రాణించి సత్తా చాటాలని తెలిపారు. క్రీడల్లో పథకాలు సాధించడం వల్ల భవిష్యత్తులో ఎన్నో ఉపయోగాలు ఉంటాయని తెలియజేశారు. గతి స్థాయిలో రాణించి జన్మనిచ్చిన ఊరికి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని చెప్పారు. విద్యార్థి దశనుండే పిల్లలు క్రీడలు పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలు నిత్యజీవితంలో ఎంతగానో ఉపయోగపడతాయని క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిస్తే విద్య ఉద్యోగ విభాగాల్లో రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. ప్రతి ఒక విద్యార్థి క్రీడలు ఆడేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని తెలియజేశారు. క్రీడలు దేహదారుఢ్యానికి మేధాశక్తిని పెంపొందేందుకు అలాగే పూర్తిస్థాయి ఆరోగ్యవంతునిగా ఉండేందుకు ఎంతగానో తోడ్పాటును ఇస్తాయని తెలిపారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ వివిధ క్రీడా అసోసియేషన్ నిర్వహించే ప్రతి పోటీల్లో పాల్గొని విద్యార్థి తనలోని సత్తాను బయటకు తీసి ఏదో ఒక క్రీడలో రాణించేలా శిక్షణ పొందాలని సూచించారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడా అసోసియేషన్లు నిర్వహించే పోటీలకు గురరాజ ఇంటర్నేషనల్ స్కూల్ తోడ్పాటు అందిస్తుందని తెలిపారు.

రెడ్ క్రాస్ & కేర్ బ్యూటీ అస్తెటిక్స్ట్రైనింగ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళల ఆర్థిక స్వావలంబనకు బ్యూటీ పార్లర్ శిక్షణ..



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 18. (నంది పత్రిక):మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, సొంత కాళ్లపై నిలబడటంతో పాటు కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలనే లక్ష్యంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ మరియు జిల్లా కలెక్టర్ సూచన మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు కేర్ బ్యూటీ ఎస్తటిక్ అండ్ ట్రైనింగ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత బ్యూటీ పార్లర్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఇప్పటికే మొదటి బ్యాచ్‌కు చెందిన మహిళలు శిక్షణ పూర్తి చేసుకోగా, రెండో బ్యాచ్‌కు శిక్షణ కొనసాగుతోందనీ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు.రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కేర్ బ్యూటీ పార్లర్ నందు శిక్షణ పొందిన మహిళలకు ఇంకో రోజుల కలెక్టర్ సూచన మేరకు స్వయం ఉపాధి అవకాశాలు, బ్యాంకు రుణాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రామకృష్ణ డిగ్రీ కళాశాల బ్రాంచ్ మేనేజర్ రవీంద్రబాబును ఆహ్వానించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా శాఖ సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.కేర్ బ్యూటీ అస్తెటిక్స్ ట్రైనింగ్ సెంటర్ మొదటి వార్షికోత్సవం పూర్తి అయిన సందర్భంగా నిర్వాహకులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు ఉస్మాన్ బాషా మాట్లాడుతూ.. మహిళలకు ఉచితంగా బ్యూటీ పార్లర్ శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. శిక్షణ పొందిన మహిళలు కేవలం సర్టిఫికెట్లకే పరిమితం కాకుండా, నేర్చుకున్న నైపుణ్యాలను ఆచరణలో పెట్టి సొంతంగా బ్యూటీ పార్లర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ రవీంద్రబాబు మాట్లాడుతూ.. వృత్తి నైపుణ్యాలు కలిగిన మహిళలు బ్యాంకుల సహకారంతో రుణాలు పొందుతూ సొంత వ్యాపారాలు ప్రారంభించుకోవచ్చని వివరించారు. బ్యాంకింగ్ రుణ సదుపాయాలు, వాటి వినియోగం, స్వయం ఉపాధి రంగంలో ముందుకు వెళ్లేందుకు అవసరమైన ఆర్థిక అంశాలపై అవగాహన కల్పించారు.కేర్ బ్యూటీ ఎస్తటిషియన్, న్యూట్రిషనిస్ట్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు నైపుణ్య శిక్షణ అందించి, వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు.ప్రొఫెషనల్ బ్యూటీషియన్ వసంత మహిళలకు శిక్షణకు సంబంధించిన వృత్తిపరమైన అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు ఉస్మాన్ బాషా, డీఎఫ్ఓ అబ్దుల్లా, కేర్ బ్యూటీ పార్లర్‌కు చెందిన రెండో బ్యాచ్ శిక్షణార్థి మహిళలు, మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు పాల్గొన్నారు.మహిళలకు శిక్షణతో పాటు బ్యాంకింగ్ సహకారం, స్వయం ఉపాధిపై అవగాహన కల్పించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి ఆర్థిక స్వాతంత్ర్యం దిశగా నడిపించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

ప్రమాణ స్వీకారానికి హాజరు కావాలి

కొత్తపల్లి – నంది పత్రిక : మండల కేంద్రమైన కొత్తపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నేడు జరిగే ఎంపీటీసీల ప్రమాణ స్వీకారానికి ఎంపీటీసీలు హాజరు కావాలని డిఆర్ డి ఎ పిడి మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీధర్ రెడ్డి. అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి మేరీలు బుధవారం తెలిపారు. మండలంలోని 9 ఎంపీటీసీల ప్రమాణ స్వీకారానికి ఎంపీటీసీలు సమయానికి హాజరు కావాలన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నుంచి నోటీసులు అందిన ప్రతి ఎంపీటీసీ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ముందుగా కో–ఆప్టేడ్ ఎన్నిక ఉంటుందన్నారు. కో–ఆప్టేడ్ ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు ఉదయం 10 గంటల లోపు నామినేషన్ వేయాలన్నారు. నామినేషన్ అనంతరం కో–ఆప్టేడ్ సభ్యున్ని ఎన్నిక ఉంటుదని తెలిపారు. ఎంపీటీసీల ప్రమాణ స్వీకారం అనంతరం వైస్ ఎంపీపీ, ఎంపీపీ ఎన్నిక ఉంటుందని తెలిపారు. ఎంపీపీ ఎన్నిక పాల్గొన్న సభ్యులలో మెజార్టీగా చేతులు ఎత్తిన వ్యక్తిని ఎంపీపీని ఎన్నుకోవడం జరుగుంతని వెల్లడించారు.

గ్రామాల సమగ్రాభివృద్ధి భాజపాతోనే సాధ్యం.





సర్పంచ్ ఎన్నికల్లో కమలం వికసించాలి.

గ్రామ స్వరాజ్య స్థాపనే భాజపా లక్ష్యం

గడపగడపకూ మోదీ సంక్షేమ పథకాలను తీసుకెళ్లాలి.

సర్పంచ్ అభ్యర్థుల సన్నాహక సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు

నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 18 (నంది పత్రిక)రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాజపా బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులంతా సమష్టిగా కృషి చేసి విజయధ్వంకా మోగించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచి అభ్యర్థులతో బుధవారం నిర్వహించిన ప్రత్యేక సన్నాహక సమావేశంలో అభిరుచి మధు పాల్గొని మాట్లాడారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత కీలకమని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి అభ్యర్థుల గెలుపునకు బాటలు వేయాలని దిశానిర్దేశం చేశారు.

కేంద్ర పథకాలే మన ప్రచారాస్త్రాలు

గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చేందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గడపగడపకూ తీసుకెళ్లాలని అభిరుచి మధు సూచించారు. ఉపాధి హామీ నిధులు, జల్‌జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీరు, పీఎం ఆవాస్ యోజన కింద పక్కా గృహాలు, స్వచ్ఛ భారత్, కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాలతో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. పంచాయతీలకు నేరుగా నిధులు కేటాయిస్తూ గ్రామ స్వరాజ్యానికి కేంద్రం పెద్దపీట వేస్తోందని, ఈ విషయాన్ని ఓటర్లలోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు.

సమన్వయంతో ముందుకు సాగాలి

గ్రామ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు ఎలాంటి భేదాభిప్రాయాలకు తావివ్వకుండా పూర్తి సమన్వయంతో పనిచేయాలని మధు హితవు పలికారు. స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కట్టుబడి ఉంటామని ప్రజలకు భరోసా ఇవ్వాలన్నారు. ప్రత్యర్థుల ప్రలోభాలకు లొంగకుండా, నిజాయతీ, అభివృద్ధి అజెండాతో ప్రజల మద్దతు కూడగట్టాలని సూచించారు. ఎన్నికల నియమావళిని పక్కాగా పాటిస్తూనే ప్రచారంలో దూసుకువెళ్లాలని, అభ్యర్థులకు జిల్లా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పదాధికారులు, వివిధ మండలాల అధ్యక్షులు, సర్పంచి అభ్యర్థులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా రాయలసీమ ఆత్మగౌరవ దినోత్సవం!





98 ఏళ్లయినా ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తికి అనుగుణంగా అభివృద్ధికి నోచుకోని రాయలసీమ!

2028 నాటికి రాయలసీమను అభివృద్ధి చేసి, ఆత్మగౌరవ శతాబ్ది ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి!

శ్రీబాగ్ ఒడంబడిక స్ఫూర్తితో రాయలసీమకు న్యాయం చేయాలి.

రాయలసీమ సాగునీటి సాధన సమితి డిమాండ్

నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 18 (నంది పత్రిక)

రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో రాయలసీమ నామకరణ దినమైన నవంబర్ 18న 'రాయలసీమ ఆత్మగౌరవ దినోత్సవాన్ని' బుధవారం నంద్యాలలోని సమితి ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సమితి ఉపాధ్యక్షులు వై.ఎన్. రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమితి నాయకులు, సభ్యులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొని మిఠాయిలు పంచి వేడుకలు నిర్వహించారు.

రాయలసీమ నామకరణం చారిత్రక నేపథ్యం

1928 నవంబర్ 17, 18 తేదీలలో నంద్యాలలో జరిగిన ఆంధ్ర మహాసభలో భాగంగా నవంబర్ 18న ప్రథమ దత్తమండలాల సభ నిర్వహించారు. ఈ సభలో దత్తమండలాల ఆర్థిక పరిస్థితులు, సాగునీటి వసతులు, పెండింగ్ ప్రాజెక్టులు, విద్యారంగ అభివృద్ధి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అప్పటివరకు 'సీడెడ్ జిల్లాలు', 'దత్తమండలాలు'గా పిలువబడుతున్న ఈ ప్రాంతానికి ఆ పేర్లు పరాయి పాలకుల ఆధిపత్యానికి, దాస్యానికి ప్రతీకలుగా ఉన్నాయని, ప్రాంతీయ ఆత్మగౌరవాన్ని, ప్రత్యేక వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే మరో పేరు ఉండాలని సభలో అభిప్రాయం వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఉత్తరాంధ్రకు చెందిన ప్రముఖ విద్వాంవేత్త చిలుకూరి నారాయణరావు గారు 'దత్తమండలాలు' అనే పేరుకు బదులుగా 'రాయలసీమ' అనే పేరు సముచితంగా ఉంటుందని ప్రతిపాదించగా, సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.ఆ తరువాత రాయలసీమ పేరును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో పప్పూరు రామాచార్యులు, చిలుకూరి నారాయణరావు, గాడిచర్ల హరిసర్వోత్తమరావు తదితర ప్రముఖులు విశేష కృషి చేశారు. ముఖ్యంగా పప్పూరు రామాచార్యులు తమ 'సాధన' పత్రిక ఉపశీర్షికను 'వాయిస్ ఆఫ్ ద డిస్ట్రిక్ట్' నుంచి 'వాయిస్ ఆఫ్ రాయలసీమ'గా మార్చి ఈ పేరుకు విస్తృత ప్రచారం కల్పించారు.

పేరు మారింది... కానీ సీమ బతుకులు మారలేదు!

ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ... 1928 నవంబర్ 18న ఇదే నంద్యాల గడ్డపై 'సీడెడ్ జిల్లాలు' అనే దాస్యపు ముద్రను చెరిపివేసి, మన చరిత్ర, సంస్కృతి, వారసత్వానికి ప్రతీకగా 'రాయలసీమ' పేరును ప్రకటించుకోవడం కేవలం నామకరణం కాదని, అది ప్రాంతీయ ఆత్మగౌరవానికి నాంది పలికిన చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. ఆనాటి నాయకుల పోరాట స్ఫూర్తి నేటి తరానికి దిక్సూచి కావాలని అన్నారు. అయితే 98 సంవత్సరాలు గడిచినా ఆనాటి ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తికి అనుగుణంగా రాయలసీమ అభివృద్ధి చెందకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందన్నారు. ఒకవైపు ఎండిపోతున్న పొలాలు, తాగునీటి కోసం అల్లాడుతున్న ప్రజలు, మరోవైపు ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్న కుటుంబాలు, ఏళ్ల తరబడి అసంపూర్తిగా మిగిలిన సాగునీటి ప్రాజెక్టులు, అప్పుల భారంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతులు... ఇవన్నీ ప్రకృతి సృష్టించిన సమస్యలు మాత్రమే కావని, పాలక వ్యవస్థల నిర్లక్ష్యం, ప్రణాళికా లోపాల ఫలితమని విమర్శించారు. విద్య, వైద్యం, పరిశ్రమలు, ఉపాధి రంగాల్లోనూ రాయలసీమ తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

శ్రీబాగ్ ఒడంబడిక నుంచి విభజన హామీల వరకు... అన్నీ కాగితాలకే పరిమితం!

శ్రీబాగ్ ఒడంబడికలో రాయలసీమకు ఇచ్చిన హామీల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వేకీకరణ చట్టం ప్రకటించిన అభివృద్ధి హామీల వరకు ఏవీ సమర్థవంతంగా అమలు కాలేదని వక్తలు విమర్శించారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన వారే అత్యధికంగా ముఖ్యమంత్రులుగా పనిచేసినప్పటికీ, ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధిపై తగినంత దృష్టి సారించకపోవడం దురదృష్టకరమన్నారు. అదేవిధంగా శ్రీబాగ్ ఒడంబడికలో కుదిరిన పరస్పర అంగీకారాలను గౌరవించి అమలు చేయడంలో కోస్తాంధ్ర నాయకత్వం చిత్తశుద్ధి ప్రదర్శించాల్సిన బాధ్యత ఉందన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి పేరుతో అమరావతికి మాత్రమే ప్రాధాన్యతనిస్తూ, రాయలసీమలో ఏర్పాటు చేయాల్సిన సంస్థలు, అభివృద్ధి కార్యక్రమాలను విస్మరించడం, ఇప్పటికే ఉన్న సంస్థలను తరలించే ప్రయత్నాలు చేయడం, సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం వహించడం ప్రాంతీయ అసమానతలను మరింత పెంచుతాయని హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధికి కట్టుబడి ఉండాల్సిన పాలకులు ఒక ప్రాంతానికే అభివృద్ధిని పరిమితం చేయడం సమంజసం కాదన్నారు. కేవలం ప్రకటనలు, హామీలతో ప్రజలను మభ్యపెడుతూ మరో వందేళ్లు గడిపే పరిస్థితి రాకూడదని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రాయలసీమ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

2028 రాయలసీమ ఆత్మగౌరవ శతాబ్ది ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి!

1928లో రాయలసీమ నామకరణంతో ప్రారంభమైన ఆత్మగౌరవ ప్రస్థానానికి 2028లో వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా, ఆ చారిత్రక ఘట్టాన్ని ప్రభుత్వం అధికారికంగా గుర్తించి శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని వక్తలు డిమాండ్ చేశారు. అయితే శతాబ్ది ఉత్సవాలు కేవలం వేడుకలు, ప్రసంగాలు, ప్రకటనలకే పరిమితం కాకూడదని, 2028 నాటికి రాయలసీమ సమగ్ర అభివృద్ధికి నిర్దిష్ట లక్ష్యాలు, కాలపరిమితితో కూడిన కార్యాచరణను ప్రభుత్వం రూపొందించి అమలు చేయాలని స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, తాగునీటి భద్రత, విద్య, వైద్యం, పరిశ్రమలు, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ రాయలసీమకు న్యాయం చేసినప్పుడే ఆత్మగౌరవ శతాబ్ది ఉత్సవాలకు నిజమైన సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు. రాయలసీమకు దక్కాల్సిన న్యాయమైన వాటాలు, హక్కులు, అభివృద్ధి అవకాశాలను సాధించుకునే వరకు సమితి ప్రజా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, విశ్రాంత ఆంధ్రా బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శివనాగిరెడ్డి, చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, డాక్టర్ నారపురెడ్డి, మున్సిపల్ కార్మిక సంక్షేమ సంఘం నాయకులు షణ్ముఖరావు, ప్రొఫెసర్ శివరామిరెడ్డి, కొమ్మా శ్రీహరి, నేపథ్య గాయకులు నారాయణ గౌడ్, శివరామిరెడ్డి, పట్నం రాముడు, నాగేశ్వరరెడ్డి, న్యాయవాది అసదుల్లా, సుబ్బారెడ్డి, జానోజాగో మహబూబ్ భాష, రాఘవేంద్ర గౌడ్, నిట్టూరు సుధాకర్ రావు, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



మెనూ పాటించాలి

- రుచికరమైన భోజనం అందించాలి

- ఎంఇవో నాగరాజు



కొత్తపల్లి – నంది పత్రిక : మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలులో మెనూ తప్పక పాటించాలని, భోజనం రుచికరంగా ఉండాలని మండల విద్యాశాఖ అధికారి నాగరాజు సూచించారు. బుధవారం మండలంలోని ఎం లింగాపురం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉండాలి అన్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టాలి అన్నారు. విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులకు తెలుగులో డిక్టేషన్ నిర్వహించి, చదవడం, రాయడం వారి సామర్థ్యాలను పరిశీలించామన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని. అక్షర దోషాలను సరిదిద్దుకోవాలని విద్యార్థులకు సూచించామన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు ఉపాధ్యాయులు ఇంటివని (హోంవర్క్) కచ్చితంగా ఇవ్వాలన్నారు. వంటశాలలో పరిశుభ్రత. భోజనం నాణ్యత, పరిమాణం బాగున్నాయని, విద్యార్థులు క్రమశిక్షణతో భోజనం చేస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.



Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #D.NO.: 1-639-1-7-11, NEAR NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPARI, ANANTHAPURAMU, ANDHRA PRADESH-515411, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:-APTEL/26/A6831. Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

ఓటరు ప్రాముఖ్యత పై విద్యార్థుల్లో అవగాహన

ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు

డి ఆర్ ఓ రాము నాయక్

నంద్యాల బ్యూరో, నవంబర్ 18(నంది పత్రిక:– ఓటరు జాబితా ప్రాముఖ్యత, ఓటు హక్కు వినియోగంపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలు నందు ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీల కార్యక్రమం ను డి ఆర్ ఓ రాము నాయక్ జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి, మనోహర్, సూపర్డెంట్ ఎలక్షన్ సెల్ తో కలసి నిర్వహించిన ఈ పోటీలను ఒక్కో విద్యా సంస్థ నుంచి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేశారు. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన 10 మంది విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. డి ఆర్ ఓ మాట్లాడుతూ.. ఓటరు జాబితా ప్రాముఖ్యత, ఓటు హక్కు వినియోగంపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. వ్యాసరచన పోటీల్లో ఓటరు జాబితా ప్రాముఖ్యత (ఇంపార్టెన్స్) శీట ఎలక్టరల్ రోల్), ఓటు హక్కు ప్రాముఖ్యత (ఇంపార్టెన్స్ అఫ్ వోటింగ్) అనే అంశాలను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ క్విజ్ పోటీల్లో భాగంగా విద్యార్థులకు 50 ప్రశ్నలతో పరీక్ష నిర్వహించామన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన 10 మంది విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు పట్ల అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.



దేశంలోని సమస్త కార్మికుల సమస్యల పరిష్కారం కోసం,హక్కుల రక్షణ కోసం, ప్రభుత్వ మరియు ప్రజల ఆస్తుల పరిరక్షణ కోరుతూ చలో ఢిల్లీ :-సీఐటీయూలి



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 18. (నంది పత్రిక):దేశవ్యాప్తంగా యావత్ కార్మిక వర్గం హక్కుల కోసం డిసెంబర్ 1 2 3 తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు కార్మికులు పాల్గొనాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు పిలుపునిచ్చారు స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశం అనంతరం పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ముందుగా జరిగిన సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసురత్నం అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, కే మహమ్మద్ గౌస్, షేభారాణి,నిర్మల,గురుస్వామి,జిల్లా కార్యదర్శులు లక్ష్మణ్, బాల వెంకట్, రామ్ నాయక్, శివరాం, రమణకుమారి, నాగమణి లు పాల్గొనడం జరిగింది.అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ కార్మిక హక్కుల నారించే నాలుగు లేబర్ కోర్సును రద్దు చేయాలని 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కార్మికులందరికీ కనీస వేతనం 42,000గా నిర్ణయించి అమలు చేయాలని స్కీమ్ వర్కర్లైన అంగన్వాడీ ఆశా మధ్యాహ్న భోజనం అదేవిధంగా జాతీయ ఆరోగ్య మిషను సర్వ శిక్ష అభియాన్ గ్రామీణ ఉపాధి తదితర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ స్కీములో పనిచేస్తున్న వారందరినీ కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టాలు అమలు చేయాలి వివిధ ప్రభుత్వ శాఖలు సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని రెగ్యులర్ చేయాలని హమాలీ ఆటో ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్, హకర్స్, గిగ్ వర్కర్లు వంటి అసంఘటితరంగా కార్మికులందరికీ సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, రిటైర్ అయిన కార్మికులకు కనీస పెన్షన్ 21000గా నిర్ణయించి అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో, శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రభుత్వ మరియు ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెట్టే చర్యలను ఆపాలని, భూమి,నీరు– అడవులపై ప్రజల హక్కులను పరిరక్షించాలని కోరుతూ ఈ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిసెంబర్ 1,2,3 తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని సిఐటియుగా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ చలో ఢిల్లీ కార్యక్రమంలో లక్షలాదిమంది కార్మికులు పాల్గొన నున్నారని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలైనా సంపద సృష్టికర్తలైన కార్మిక వర్గం పరిస్థితి ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని మరింత దుర్భరంగా మారుతుంది అన్నారు. శతాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నేటికీ నాలుగు లేబర్ కోడులుగా కుదింపు చేసి కార్మికులకు హక్కులు లేకుండా పెట్టుబడుదారులకు కార్పొరేట్ సంస్థలకు నయా బానిసలుగా చేసే విధానాలను సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తుందని కార్మికుల సంక్షేమం కంటే పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు ప్రయోజనాలే ముఖ్యంగా చేస్తున్న మోడీ ప్రభుత్వానికి హెచ్చరికను చేయడం కోసం జరుగుతున్న ఈ పోరాటాన్ని ప్రజలందరూ గమనించి రాబోయే కాలంలో మోడీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపే రీతిలో ప్రజలందరూ సమయత్వం కావాలని పిలుపునిచ్చారు.

సర్పంచ్ గా గెలిపిస్తే 70 సంవత్సరాలుగా జరగని పెద్దమ్మ తల్లి దేవర మహోత్సవం సొంత నిధులతో జరిపిస్తా.

మహదేవపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కంపరాజు లక్ష్మీ ప్రియాంక రాజేష్ గౌడ్ దంపతులు.

శిరివెళ్ల (నంది పత్రిక):శిరివెళ్ల మండల పరిధిలోని మహదేవపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే 70 సంవత్సరాలుగా జరగని పెద్దమ్మతల్లి దేవర మహోత్సవాన్ని సొంత నిధులతో జరిపిస్తానని కంపరాజు లక్ష్మీ ప్రియాంక రాజేష్ గౌడ్ దంపతులు హామీ ఇచ్చారు. మహదేవపురం గ్రామములో బుధవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ గా నామినేషన్ వేసిన అనంతరం మొదటిసారిగా ప్రచారం నిర్వహించారు. మహదేవపురం గ్రామంలో ఈపాటికే పలు హిందూ దేవాలయాల జీర్ణోద్ధరణ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించినట్లు గ్రామస్తులు తెలిపారు.ప్రస్తుతం జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కంపరాజు లక్ష్మీ ప్రియాంక గారిని అధిక మెజారిటీతో గెలిపిస్తే పెద్దమ్మతల్లి దేవర మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించి 70 సంవత్సరాల అనంతరం గ్రామ ప్రజలకు నేటి తరం యువతకు ఉత్సవాలను అంకితం చేస్తానన్నారు. కులమత వర్గాలకు అతీతంగా ఆపదలో కష్టాల్లో ఆదుకునే కంపరాజు రాజేష్ గౌడ్ లక్ష్మీ ప్రియాంక దంపతులు ఇప్పటికే గ్రామంలో ప్రజాభిమానాన్ని చురగొన్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో ప్రచారానికి వెళ్లిన కంపరాజు లక్ష్మీ ప్రియాంక రాజేష్ గౌడ్ దంపతులకు గ్రామస్తులు అడుగడుగున నిరాజనం పలికారు. పూలమాలలు వేస్తూ బంతిపూల వర్షం కురిపిస్తూ గ్రామస్తులు అభిమానాన్ని చాటుకున్నారు.




నంద్యాలలో డిసెంబర్ 17, 18 తేదీల్లో దీని ఇజ్తెమా.. ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి , ఎమ్మెల్సీ ఇషాక్ భాషా..



నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 18 (నంది పత్రిక) నంద్యాల పట్టణంలోని శాంతిరామ్ ఆసుపత్రి సమీపంలో ఉన్న సున్నీ మసీదు ఆవరణలో డిసెంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించనున్న దీని ఇజ్తెమా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాషా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇజ్తెమాకు విచ్చేసే సోదరులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను సమర్థవంతంగా పూర్తి చేయాలని నిర్వాహకులతో చర్చించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు డాల్ మిల్ అమీర్, గన్ని కరీం, సలాముల్లా, జాకీర్ హుస్సేన్, యూనస్, సోహెల్ రానా, మునయ్య, మాజీ కౌన్సిలర్లు ఆరిఫ్ నాయక్, కలాం, తబ్రేజ్, మజీద్, సాదిక్ బాషా, సమ్మద్ మరియు , ముస్లిం సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బండి ఆత్మకూరు మండలంలో సర్పంచ్ పదవులకు నామినేషన్లు ప్రారంభం



బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 18: బండి ఆత్మకూరు మండలంలో సర్పంచ్ పదవులకు సంబంధించి పలువురు అభ్యర్థులు బుధవారం తమనామినేషన్లను ఎన్నికల అధికారులకు సమర్పించారు. బండి ఆత్మకూరులో స్వతంత్ర అభ్యర్థిగా ఇలియాస్ తన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారికి సమర్పించారు. ఏ కోడూరు మీకోడూరు సోమయాజుల పల్లె గ్రామపంచాయతీలలో ఒక్కొక్కరు చొప్పున సర్పంచి పదవులకు నామినేషన్లను దాఖలు చేశారు. నారాయణపురం గ్రామపంచాయతీకి నలుగురు, చిన్నదేవలాపురం గ్రామపంచాయతీకి ఇద్దరు చొప్పున సర్పంచి పదవులకు నామినేషన్లను ఎన్నికల అధికారులకు సమర్పించారు. ఎర్రగుంట్ల గ్రామపంచాయతీకి సంబంధించి 9 వార్డులకు అభ్యర్థులు బండి ఆత్మకూరు క్లస్టర్ లో తమ నామినేషన్లను అధికారులకు సమర్పించారు. వెంగల్ రెడ్డి పేటలో ఏడు వార్డులకు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు.

పకడ్బందీగా ఏర్పాట్లు బండి ఆత్మకూరు మండలంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులకు సంబంధించి నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే పంచాయతీలలో అధికారులు పకడ్బందీగా ఏర్పాటు చేశారు. బండి ఆత్మకూరు మండలంలోని 20 గ్రామ పంచాయతీలను ఏడు క్లస్టర్లుగా విభజించారు. ఒక్కొక్క క్లస్టర్ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేకంగా పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. అభ్యర్థులు తమ నామినేషన్లు వేసేందుకు ముహూర్త బలం బుధవారం నాడు సరిగా లేకపోవడంతో చాలామంది అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు ముందుకు రాలేదు. గురువారం నామినేషన్ల ప్రక్రియ జోరు అందుకునే అవకాశం ఉంది. చాలా గ్రామాలలో ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక విషయంలో ఇరు పార్టీలకు చెందిన నాయకులు తల మునకలు అవుతూ ఉన్నారు.

రూ.1.50 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పబ్లిక్ ప్రాసిక్యూటర్

కేసులో నిందితుడికి అనుకూలంగా సాక్షుల విచారణ జరిపించి, కేసులో నిర్దోషిగా బయటపడేలా సహకరించేందుకు రూ.1.50 లక్షలు లంచం తీసుకుంటూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డోంకెన రవీందర్, మధ్యవర్తిగా వ్యవహరించిన ప్రైవేటు వ్యక్తి రెడ్డిరాజుల రాజయ్య ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. బుధవారం పెద్దపల్లిలోని రవీందర్ నివాసంలో ఏసీబీ కరీంనగర్ యూనిట్ అధికారులు వీరిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మొదట రూ.2 లక్షలు డిమాండ్ చేసిన రవీందర్, ఫిర్యాదుదారుడి విజ్ఞప్తితో రూ.1.50 లక్షలకు తగ్గించారు. ఈ మొత్తాన్ని రాజయ్య ద్వారా స్వీకరించగా, అతడి ప్యాంటు ఎడమ జేబులో నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాజయ్య చేతివేళ్లకు నిర్వహించిన రసాయన పరీక్షల్లోనూ సానుకూల ఫలితాలు వచ్చాయి.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ ఓటర్ల నమోదుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి



ఇప్పటివరకు 3475 దరఖాస్తులు స్వీకరణ 1,118 దరఖాస్తులు పరిశీలన దశలో పెండింగ్

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 18 నంది పత్రిక

ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉపాధ్యాయ ఓటర్ల నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఉపాధ్యాయుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల కమిషన్ సంబంధిత అధికారులకు సూచించారు.బుధవారం భారత ఎన్నికల కమిషన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతీయ ఎన్నికల కమిషన్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉపాధ్యాయ ఓటర్ల నమోదు ప్రక్రియ, ఇప్పటివరకు అందిన దరఖాస్తులు, వాటి పరిశీలన, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 3475 ఉపాధ్యాయ ఓటరు నమోదు దరఖాస్తులు అందినట్లు వెల్లడించారు. వీటిలో 1,118 దరఖాస్తులు వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ కళాశాలల నుంచి అందిన దరఖాస్తులకు సంబంధించి కళాశాలల రిజిస్ట్రేషన్, ఆర్జేడీ స్థాయి ధృవీకరణ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉండటంతో కొన్ని సాంకేతిక కారణాల వల్ల దరఖాస్తుల పరిశీలనలో జాప్యం జరుగుతున్నట్లు వివరించారు.పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని, రిజిస్ట్రేషన్, ధృవీకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి అర్హమైన దరఖాస్తులకు ఆమోదం తెలిపేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత కళాశాలల యాజమాన్యాలు, అధికారులతో సమన్వయం చేసుకోవాలని వివరించారు. గత 2021 ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో జిల్లాలో మొత్తం 3018 ఉపాధ్యాయ ఓటరు నమోదు దరఖాస్తులు మాత్రమే అందగా, ప్రస్తుత ఎన్నికలకు సంబంధించి ఇప్పటివరకు 3475 దరఖాస్తులు అందాయని అన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఉపాధ్యాయుల నమోదు దరఖాస్తుల సంఖ్య పెరిగిందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల్లో ఓటు హక్కుపై అవగాహన పెరగడం, నమోదు ప్రక్రియలో భాగస్వామ్యం కలిగి ఉండటం కారణమన్నారు.

ఉపాధ్యాయ సంఘాలు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశాలు“.

జిల్లాలో ఉపాధ్యాయ ఓటర్ల నమోదును మరింత పెంచేందుకు ఇప్పటికే పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించినట్లు ఎలక్షన్ కమీషన్ కు కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ప్రాధాన్యతను వారికి వివరించి, అర్హులైన ఉపాధ్యాయులందరూ నిర్ణీత నిబంధనల ప్రకారం తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. అర్హులైన ఉపాధ్యాయులు ఎవరూ ఓటరు నమోదు ప్రక్రియకు దూరం కాకుండా చూడాలని, అందిన ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించటం జరుగుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, ఉపాధ్యాయ ఓటర్ల నమోదు ప్రక్రియను పారదర్శకంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆమె వివరించారు. జిల్లాలో ఉపాధ్యాయ ఓటర్ల నమోదును మరింత విస్తృతం చేయడంతో పాటు, దరఖాస్తుల పరిశీలన, ఆమోద ప్రక్రియను వేగవంతం చేయడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందని ఎలక్షన్ కమీషన్ కు వివరించారు. ఈఓ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ, డిఆర్ఓ పి గ్లోరియా, డీఈఓ అనిల్ కుమార్, ఎలక్షన్ సూపరిటెండెంట్ శేఖర్ ఉన్నారు.



నేల ఆరోగ్య పరిరక్షణపై శాస్త్రవేత్తల శిక్షణ కార్యక్రమం



కొత్తపల్లి – నంది పత్రిక : నేల ఆరోగ్య పరిరక్షణతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమన్ని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ప్రభావతమ్మ, జిల్లా వనరుల కేంద్రం ప్రతినిధి వెంకటేశ్వరరెడ్డి, మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం ఆధ్వర్యంలో నిర్వహించారు బుధవారం కొత్తపల్లి మండలం, ఎదురుపాడు గ్రామంలో రైతు శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. భేత్ బచావో కార్యక్రమం ఉద్దేశాలను వివరిస్తూ నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి రైతు బాధ్యత అని శాస్త్రవేత్తలు తెలిపారు. అధిక మోతాదులో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం వల్ల భూసారం దెబ్బతింటుందని వివరించారు. సమతుల్య ఎరువుల వినియోగం, సేంద్రియ ఎరువుల వాడకం, పచ్చిరొట్ట సాగు, పంట మార్పిడి, పంట అవశేషాలను నేలలో కలపడం వంటి పద్ధతులను పాటించాలని సూచించారు. పంట అవసరాలకు అనుగుణంగా ఎరువులు, నీటిని వినియోగించి వృథాను అరికట్టాలన్నారు. పంటల్లో చీడపీడల లక్షణాలను గుర్తించడం, నివారణ చర్యలు, సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై వివరించారు. పంటలను నిరంతరం పరిశీలిస్తూ పురుగుల ఉధృతిని గుర్తించాలని, జీవ నియంత్రణ పద్ధతులు, పసుపు, నీలం రంగు జిగురు అట్టలు, లింగాకర్షక బుట్టలను వినియోగించాలని సూచించారు. రబీ పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పంటల చేయించుకోవాలని సూచించారు. డిసెంబరు 15 చివరి తేదీగా పేర్కొంటూ ఎకరాకు శనగకు రూ.84. జొన్నకు రూ.60, మినుముకు రూ.48, ఉల్లికి రూ.90, వరికి రూ.126, వేరుశనగకు రూ.64,మామిడి –2250 చొప్పున ప్రీమియం చెల్లించాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు,వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్నారు.

అర్నబ్ తుఫానులో మృతిచెందిన వ్యక్తి కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం చెక్కు అందజేత...

జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ



భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 18 నంది పత్రిక అర్నబ్ తుఫాను కారణంగా మృతిచెందిన చొక్కా కిషోర్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ప్రకటించిన రిలీఫ్ నిబంధనల ప్రకారం రూ.5 లక్షల పరిహారం చెక్కును జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అందజేశారు. అదేవిధంగా, ఇదే తుఫాను కారణంగా తీవ్రంగా గాయపడిన పి. రాంబాబుకు రూ.50 వేల పరిహారం చెక్కును జాయింట్ కలెక్టర్ అందజేశారు. తుఫాను బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, నిబంధనల ప్రకారం పరిహారం అందజేస్తున్నట్లు తెలిపారు.



నామినేషన్ల ఉపసంహరణ గడువు పొడిగింపు

పోటీలో 251 మంది అభ్యర్థులు



తాడేపల్లిగూడెం బ్యూరో చీఫ్ నవంబర్ 18 నంది పత్రిక మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న చైర్‌పర్సన్ మరియు వార్డు సభ్యుల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగింది. మధ్యాహ్నం 3:00 గంటల వరకు వివిధ వార్డులకు సంబంధించి మొత్తం 10 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.మొత్తం 48 వార్డులకు గాను వివిధ స్థానాల నుంచి 261 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, నేడు 10 మంది తప్పుకున్నారు. దీంతో ప్రస్తుతం బరిలో మొత్తం 251 మంది అభ్యర్థులు నిలిచారు.

రేపటితో ముగియనున్న గడువు :నామినేషన్ల ఉపసంహరణకు రేపు (నవంబర్ 19, 2026) మధ్యాహ్నం 3:00 గంటల వరకు తుది గడువు ఉందని కమిషనర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, పోటీ నుంచి తప్పుకోవాలనుకునే అభ్యర్థులు సంబంధిత విత్‌డ్రా ఫారాలపై సంతకాలు చేసి ఎన్నికల అధికారికి అందజేయాలని సూచించారు. అలాగే, రాజకీయ పార్టీల తరపున అధికారిక గుర్తింపు కోసం 'ఫామ్-బి' (సమర్పించాల్సిన అభ్యర్థులు కూడా రేపు మధ్యాహ్నం 3:00 గంటలలోపు ఎన్నికల అధికారికి అందజేయాలని స్పష్టం చేశారు. నిర్దేశిత సమయం లోపు పత్రాలు సమర్పించిన వారిని ఆయా పార్టీల తరపున పోటీలో ఉన్న అధికారిక అభ్యర్థులుగా ప్రకటిస్తామని అధికారులు తెలిపారు.

రెండో విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ,



భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 18 నంది పత్రిక గణపవరం మండలం సరిపల్లి గ్రామంలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి బుధవారం నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటు చేసిన కేంద్రంలోని ఏర్పాట్లను, ఎన్నికల విధుల నిర్వహణ తీరును ఆమె పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు అవసరమైన సమాచారాన్ని, సూచనలను స్పష్టంగా అందించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ప్రతి అంశంలో పారదర్శకత పాటిస్తూ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల రెండవ విడత నామినేషన్ల స్వీకరణకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి.





నామినేషన్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలన.
జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 18 నంది పత్రిక

ఎన్నికల నిబంధనలు పాటిస్తూ పారదర్శకంగా నామినేషన్ల స్వీకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు.

గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు 2026లో భాగంగా సర్పంచ్, వార్డు సభ్యులు రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శ్రీమతి చదలవాడ నాగరాణి బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు.

ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ కోసం ఏర్పాటు చేసిన అత్తిలి మండలం, అత్తిలి గ్రామ పంచాయతీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రంతో పాటు కంచుమర్రు, స్కిన్నెరపురం గ్రామ పంచాయతీ కు సంబందించి కంచుమర్రు గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని, ఇరగవరం మండలం, రేలంగి గ్రామ పంచాయతీ లను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఆయా కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సదుపాయాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. నామినేషన్ కేంద్రాల్లో అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నామినేషన్ పత్రాల స్వీకరణ, వాటి పరిశీలన, సంబంధిత రికార్డుల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు.

గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల రెండవ విడత నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ పర్యటన లో డిపిఒ పి. విజయభాస్కర్, అత్తిలి మండలం, ఇరగవరం మండలం యం ఆర్ ఓ, యం డి ఓ లు తదితరులు పాల్గొన్నారు.





యాంటీబయాటిక్స్‌ను వైద్యుల సూచన మేరకే వినియోగించాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. యుగంధర్
విచక్షణారహిత వినియోగంతో మందుల ప్రభావం తగ్గే ప్రమాదం ఉంది

కడప బ్యూరో చీఫ్, నవంబర్ 18: నంది పత్రిక

యాంటీబయాటిక్స్‌ను వైద్యుల సూచన లేకుండా, అవసరం లేని సందర్భాల్లో వినియోగించడం వల్ల మందులకు లొంగని సూక్ష్మజీవులు పెరిగి, భవిష్యత్తులో వ్యాధులకు చికిత్స అందించడం కష్టతరమవుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. యుగంధర్ తెలిపారు.నవంబర్ 18 నుంచి 24వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ప్రపంచ యాంటీమైక్రోబియల్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాల నిర్వహణపై బుధవారం తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన ఆయన.. సంబంధిత ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంపై జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ ఏడాది "ఒకే ఆరోగ్యం సమిష్టి చర్య: యాంటీమైక్రోబియల్ నిరోధకతను ఇప్పుడే నివారిద్దాం" అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. యాంటీబయాటిక్స్‌ను బాధ్యతా యుతంగా వినియోగించడం ద్వారా యాంటీమైక్రోబియల్ నిరోధకతను(ఏ ఎం ఆర్) అరికట్టవచ్చన్నారు. సాధారణ జలుబు, వైరల్ జ్వరాలు, ఫ్లూ వంటి వ్యాధులకు యాంటీబయాటిక్స్ అవసరం ఉండదని, అర్హత కలిగిన వైద్యుల సూచన మేరకే వాటిని తీసుకోవాలని డా. యుగంధర్ తెలిపారు. వైద్యులు నిర్దేశించిన మోతాదు, చికిత్స వ్యవధిని తప్పనిసరిగా పాటించాలని, మధ్యలో మందులు ఆపడం లేదా సొంతంగా మోతాదును మార్చుకోవడం చేయరాదన్నారు. మిగిలిపోయిన మందులను తిరిగి వినియోగించడం, ఇతరులకు ఇవ్వడం, అవసరం లేకుండా బలమైన యాంటీబయాటిక్స్ వాడటం నివారించాలని సూచించారు.

వైద్యపరంగా అవసరమైన సందర్భాల్లో కల్చర్, యాంటీ బయాటిక్ సెన్సిటివిటీ పరీక్షల ఆధారంగా చికిత్స అందించడం ముఖ్యమని పేర్కొన్నారు. మానవులు, జంతువుల ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణపై కూడా దృష్టి సారిస్తూ సమన్వయంతో చర్యలు తీసుకోవడం ద్వారా యాంటీమైక్రోబియల్ నిరోధకతను నియంత్రించవచ్చన్నారు. వారోత్సవాల్లో భాగంగా గ్రామ పంచాయతీ స్థాయి నుంచి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఔషధ విక్రేతలు, నర్సులు, పశువైద్యులు, ఇతర శాఖల అధికారుల భాగస్వామ్యంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎన్‌సీడీ/ఆర్‌బీఎస్‌కే కార్యక్రమ అధికారి డా. అరిపుల్లా, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. ప్రవీణ్ కుమార్, డీపీఎంఓ డా. మొహమ్మద్ తాహా, డా. వెంకట చంద్రారెడ్డి, డెమో భారతి, ఎస్.ఓ. రమేష్ రెడ్డి, ఎపిడమాలజిస్ట్ ఖాజా మొయిద్దీన్ పాల్గొన్నారు.



గెలుపే ధ్యేయం... గ్రామ అభివృద్ధే మా లక్ష్యం.

ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాం..

సిరివెళ్ల (నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని మహాదేవపురం గ్రామానికి చెందిన టిడిపి సర్పంచ్ అభ్యర్థి వెలుగోడు రత్నమ్మ ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే చేసి చూపిస్తానని మహాదేవపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామంలోని ఓటర్లందరినీ వారు కలిసి గ్రామ సర్పంచ్ గా మాకు ఒక్క అవకాశం ఇవ్వాలని వారు కోరారు. ఈ సందర్భంగా రత్నమ్మ మాట్లాడుతూ భూమ కుటుంబం వెంట గత 30 సంవత్సరాలు నుంచి ఉంటూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సేవలు చేశామన్నారు. అయితే ప్రస్తుతం టిడిపి తరఫున సర్పంచ్ బరిలో ఉన్నానని ఎన్నికల్లో గ్రామ ప్రజలంతా అండగా నిలిచి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపిస్తారని మేము గ్రామ ప్రజలను వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, గాలి నరసింహ.బక్క బుజ్జి,బక్క మణి. గాలివిక్టర్, రాజు తదితరులు పాల్గొన్నారు తదితర టిడిపి అభిమానులు పాల్గొన్నారు.



రూపాయ బిల్లల చిల్లరతో నామినేషన్

బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 18: నోట్లు అయినా.. చిల్లర నాణేలు అయినా.. డబ్బు డబ్బే కదా! అన్నట్లు బండి ఆత్మకూరులో గ్రామపంచాయతీకి సంబంధించి ఓ యువకుడు 1500 రూపాయ బిళ్ళల చిల్లర నాణేలతో ధరా వత్తుకు సంబంధించి డిపాజిట్ చెల్లించాడు. బుధవారం గ్రామపంచాయతీకి సంబంధించి సర్పంచి పదవికి నామినేషన్ వేసేందుకు గాను ఇలియాస్ అనే యువకుడు రూపాయి బిళ్ళల చిల్లరతో సచివాలయానికి చేరుకున్నాడు. నామినేషన్ వేసే ముందు డిపాజిట్ కు సంబంధించి 1500 రూపాయల చిల్లరను డిపాజిట్ కింద చెల్లించాడు. దీంతో రూపాయి బిళ్ళలను లెక్కబెట్టుకునేందుకు సచివాలయ సిబ్బందికి ఆటవిడుపుగా మారింది. చిల్లర లెక్కపెట్టిన అనంతరం 1500 రూపాయలు ఉన్నాయని సరిచూసుకొని, నామినేషన్ పత్రాన్ని స్వీకరించారు. ఇందుకు సంబంధించిన చిల్లర డిపాజిట్ ను పంచాయతీ డెవలప్మెంట్ అధికారి రాజశేఖర్ ప్రదర్శించారు.



షేక్ సునీహకు మద్దతుగా నల్లేరు విశ్వనాథ రెడ్డి ఇంటింటి ప్రచారం

పోరుమామిళ్ల అభివృద్ధి కోసం అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి

పోరుమామిళ్ల, నవంబర్ 18 (నంది పత్రిక):బద్వేల్ నియోజకవర్గంలోని పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయతీ వైఎస్సార్‌సీపీ సర్పంచ్ అభ్యర్థి షేక్ సునీహకు మద్దతుగా వైఎస్సార్‌సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గాండ్ల వీధి, మంగలి వీధి, చాకలి వీధి, కొలిమి బజార్ ప్రాంతాల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. పోరుమామిళ్ల అభివృద్ధి కోసం షేక్ సునీహకు మద్దతు తెలిపి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పోరుమామిళ్ల వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





ఆనకట్టను నిండిస్తాం ప్రజల దాహర్తిని తీరుస్తాం.

శిరివెళ్లలో ప్రచారంలో దూసుకుపోతున్న టిడిపి అభ్యర్థులు

ముల్ల మహమ్మద్ హుస్సేన్,బీసీ ఫిదా హుస్సేన్.



సిరివెళ్ల ::(నంది పత్రిక) ఒకటి, రెండు వార్డులు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. బుధవారం సిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ లోని ఒకటి మరియు రెండవ వార్డులలో సర్పంచ్ అభ్యర్థులు ముల్ల మహమ్మద్ హుస్సేన్, బిసి పీదా హుస్సేన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరివెళ్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి ఆనకట్ట కుంటను అల్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు 24 గంటల్లో నీటితో నింపుతామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్లినో ప్రభావం ఉండగా నీటి కష్టాలు ఎదురై అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటే ప్రతిపక్ష పార్టీలు నీటి రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారు అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామని అమ్మఒడి, పెన్షన్లు ,ఫీజు రీయింబర్స్మెంట్, అన్నదాత సుఖీభవ ,పీఎం కిసాన్ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని ముళ్ళ మహమ్మద్ హుస్సేన్, బీసీ ఫిదా హుస్సేన్ లు వివరించారు. ప్రచారానికి వెళ్లిన తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు ఒకటి రెండు వార్డులలో ఘనస్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో ముళ్ల అనీష్ ఖాన్, శశిఉల్లా, సాంబ, ఎద్దు కరీముల్లా, మున్నా, షేక్షావలి, అబుబకర్ సిద్దిక్, యూనిస్, బివిండి రఫీ, అహమ్మద్ హుస్సేన్, ఎంజి రహీం, సికిందర్, రావుఫూఫ్, తదితరులు,పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం

నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలి: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



బనగానపల్లె నవంబర్ 18 నందిపత్రిక పంచాయతీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే ప్రధాన లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గ్రామ, మండల స్థాయి నాయకులకు సూచించారు.ఎన్నికల సమరానికి కూటమి శ్రేణులంతా సమాయత్తమై, గ్రామస్థాయి నుంచి పటిష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. బుధవారం బనగానపల్లె శివారులోని కాపులపల్లె ఫాంహౌస్‌లో అవుకు, బనగానపల్లె పట్టణ ఎన్డీఏ కూటమి నాయకులతో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల సన్నద్ధత సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి గ్రామంలోనూ ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం ఎన్నికల్లో కీలకమని, వ్యక్తిగత విభేదాలకు తావులేకుండా కూటమి అభ్యర్థుల విజయమే ధ్యేయంగా పనిచేయాలని స్పష్టం చేశారు.గ్రామాల వారీగా రాజకీయ పరిస్థితులను సమీక్షించుకుంటూ, ప్రజలతో నిరంతరం మమేకమై కూటమి అభ్యర్థులకు మద్దతు కూడగట్టేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త తమకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎన్నికల వ్యూహాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని సూచించారు.మునిసిపల్, పరిషత్ ఎన్నికల్లో అనుసరించిన సమన్వయ స్ఫూర్తితోనే పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు ఒకే లక్ష్యంతో ముందుకు సాగి, పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఆయన వారికి దిశానిర్దేశం చేశారు.

ఆనకట్ట కుంటను కేసి కేనాల్ ను పరిశీలించిన సర్పంచ్ అభ్యర్థి ముజఫర్ నాయక్

16వ లాక్ నుండి శిరివెళ్ళకు వస్తున్న నీటిని పక్కకు మళ్ళించింది ఎవరు.

శిరివెళ్లలో నీటి ఎద్దడి సమస్య పై డి యి తలెత్తకుండా అధికారులు తక్షణమే స్పందించాలి



శిరివెళ్ల :-(నంది పత్రిక) గత మూడు రోజుల క్రితం కెసీ కెనాల్ ప్రధాన కాలువ నుండి శిరివెళ్ల 16వ లాక్ నుండి ఆనకట్టకుంటకు మళ్ళిస్తున్న అధికారులు అర్ధాంతరంగా ఎక్కడికి మళ్ళించారు. ఆనకట్ట కుంట అడుగంటి పోతుండగా ఎవరు తీసుకువెళ్లారో అధికారులు సమాధానం చెప్పాలని శిరివెళ్ల సర్పంచ్ అభ్యర్థి ముజాఫర్ నాయక్ నిలదీశారు.శిరివెళ్ల ప్రజల నీటి కష్టాలు అధికారులకు పట్టదా ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లలో నీరు లేక మోటార్లు పనిచేయడంలేదని ప్రజల నీటి కష్టాల గురించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శిరివెళ్ల సర్పంచ్ అభ్యర్థి ముజఫర్ నాయక్ మరియు మాజీ ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం మాజీ ఉపసర్పంచ్ బసాపురం ఇంతియాజ్ మాజీ వార్డు మెంబర్ ముల్లా అన్వర్ తదితరులు ప్రశ్నించారు. బుధవారం ఉదయం ఆనకట్టను పరిశీలించి కుంటలోని నీరు అడుగంటి పోతున్నా అధికారులకు పట్టదా అని ముజఫర్ నాయక్ అన్నారు. కేసీ కెనాల్ ప్రధాన కాలువ నుండి 16వ లాకుకు నీరు వస్తుండగా అర్ధాంతరంగా పక్కకు మళ్లిస్తూ తీసుకు వెళుతున్న నాయకులు ఎవరో ప్రజలకు తెలియజేయాలని శిరివెళ్ల ప్రజల నీటి కష్టాలను గుర్తించి తక్షణమే నీరు వదలాలని డిమాండ్ చేశారు. నీటి కొరత సృష్టించి శిరివెళ్ల ప్రజలను ఇబ్బందులకు గురి చేయాలని ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని అధిక క్యూసేక్కుల నీరు దిగువకు తీసుకు వెళుతున్న అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం సమంజసం కాదన్నారు. శిరివెళ్ల ప్రజల గొంతులు తడిపే ప్రయత్నం ఎందుకు చేయడం లేదని ఆయన అధికారులను నిలదీస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి శిరివెళ్ల ఆనకట్ట కుంటకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 100 మందికి పైగా గ్రామ ప్రజలతో కలసి ప్రధాన కాలువలో అధిక మొత్తంలో వెళుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించి 16వ ఉప లాకును సర్పంచ్ అభ్యర్థి ముజాఫర్ నాయక్ పరిశీలించారు. కెసీ కెనాల్ ఇరిగేషన్ డిఈ ఏయిలతో మాట్లాడి వెంటనే ఆనకట్ట కుంట నీటితో నింపి శిరివెళ్ల ప్రజల ఇబ్బందులు కష్టాలు తీవ్రతరం కాకముందే నీటి సమస్యను పరిష్కరించాలని ముజాఫర్ నాయక్ కోరారు.

తెరిచి ఉన్న సచివాలయం.. విధుల్లో కనిపించని సిబ్బంది!

రంగసముద్రం-2 సచివాలయంలో అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం.. భద్రత లేకుండా ప్రభుత్వ ఆస్తులు, విలువైన పత్రాలు

పోరుమామిళ్ల, నవంబర్18(నంది పత్రిక):

ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన వారే బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే ఎలా? ప్రజల సమస్యలు తీర్చాల్సిన కార్యాలయాలే భద్రత లేకుండా దర్శనమిస్తే పరిస్థితి ఏంటి? కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రంగసముద్రం-2 గ్రామ సచివాలయంలో బుధవారం ఇటువంటి ఘటన చోటుచేసుకుంది. సచివాలయాన్ని పూర్తిగా తెరిచి ఉంచి, లోపల ఒక్క అధికారి లేదా సిబ్బంది కూడా లేకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అధికారుల నిర్లక్ష్యంపై స్థానిక ప్రజలు, అర్జీదారులు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

గాలికొదిలేసిన ప్రభుత్వ ఆస్తులు, విలువైన పత్రాలు!

రంగసముద్రం-2 సచివాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు కార్యాలయంలోకి వెళ్లి చూడగా తలుపులు తెరిచి ఉండటంతో ఆశ్చర్యానికి గురయ్యారు. లోపల లక్షలాది రూపాయల విలువైన కంప్యూటర్ సిస్టమ్స్, ప్రింటర్లు, స్కానర్లు ఉన్నాయి. అంతేకాకుండా ప్రజలకు సంబంధించిన భూమి రికార్డులు, ఆధార్, రేషన్ కార్డుల వివరాలు, సర్టిఫికెట్లు వంటి విలువైన ప్రభుత్వ పత్రాలు టేబుళ్లపైనే కనిపించాయి. కనీసం సచివాలయంలో వాచ్‌మన్ లేదా అటెండర్ కూడా లేకపోవడం గమనార్హం. ఎవరైనా లోపలికి వచ్చి విలువైన వస్తువులను అపహరించినా, కీలక పత్రాలను తారుమారు చేసినా బాధ్యత ఎవరిదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆస్తులు, ప్రజల వ్యక్తిగత సమాచార భద్రతపై అధికారులు ఎంతటి బాధ్యతతో వ్యవహరిస్తున్నారోనని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

సేవల కోసం వచ్చిన ప్రజలకు తప్పని నిరీక్షణ!

దూరప్రాంతాల నుంచి వివిధ ధృవీకరణ పత్రాలు, పెన్షన్లు, ఇతర ప్రభుత్వ సేవల కోసం వచ్చిన అర్జీదారులు గంటల తరబడి సచివాలయం వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతుండగా, క్షేత్రస్థాయిలో మాత్రం సిబ్బంది అందుబాటులో లేకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయంలో ఫైళ్లు, కుర్చీలు కనిపిస్తున్నా అధికారులు మాత్రం కనిపించకపోవడంతో సిబ్బంది ఎక్కడికి వెళ్లారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

పర్యవేక్షణ లోపమా? విధుల పట్ల నిర్లక్ష్యమా?

కార్యాలయ పనివేళల్లో సిబ్బంది మొత్తం ఒకేసారి విధులకు దూరంగా ఉండటానికి కారణమేంటనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పైఅధికారుల పర్యవేక్షణ లోపం వల్లే కింది స్థాయి సిబ్బంది ఇలాంటి నిర్లక్ష్యానికి పాల్పడుతున్నారా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. బయోమెట్రిక్ హాజరు నమోదు చేసి సిబ్బంది వ్యక్తిగత పనులపై వెళ్లారా? లేక విధులకు గైర్హాజరయ్యారా? అనే అంశాలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి!

ఈ ఘటనపై పోరుమామిళ్ల మండల ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని రంగసముద్రం గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యానికి కారణమైన రంగసముద్రం-2 సచివాలయ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్‌తో పాటు ఇతర సిబ్బంది విధుల నిర్వహణపై విచారణ జరిపి, బాధ్యులుగా తేలిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ ఆస్తులు, ప్రజల వ్యక్తిగత సమాచారానికి తగిన భద్రత కల్పించాలని, సచివాలయ సిబ్బంది విధుల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.





పోరుమామిళ్ల అభివృద్ధే లక్ష్యంగా అర్షియా గెలుపు కోసం ఆదిత్య రెడ్డి దంపతుల ఎన్నికల ప్రచారం!



పోరుమామిళ్ల, నవంబర్ 18 (నంది పత్రిక):బద్వేల్ నియోజకవర్గంలోని పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి షేక్ అర్షియా విజయాన్ని కాంక్షిస్తూ, ఈరోజు పోరుమామిళ్ల టౌన్‌లోని 11, 12, 13, 14వ వార్డుల్లో బద్వేల్ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల రథసారథి, యువ నాయకుడు దేవసాని ఆదిత్య రెడ్డి, ఆయన సతీమణి సాహితి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రతి ఇంటి గడప తొక్కుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా షేక్ అర్షియాకు తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ప్రచారంలో భాగంగా ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు తదితర అనేక మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మరోసారి షేక్ అర్షియాను అఖండ మెజారిటీతో గెలిపిస్తే పోరుమామిళ్లను మున్సిపాలిటీ స్థాయిలో అభివృద్ధి చేయడంతో పాటు, మరిన్ని మౌలిక వసతులు కల్పించి ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.పోరుమామిళ్ల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ షేక్ అర్షియాకు అండగా నిలిచి ఓటు వేసి గెలిపించాలని ఆదిత్య రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సిఎం భాష, రాష్ట్ర, జిల్లా, మండల అనుబంధ విభాగాల నాయకులు ఈశ్వరమ్మ, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రాజీవ్ భాష, రాళ్లపల్లి నరసింహులు, షేక్ మస్తాన్, దాదా పీర్, మహబూబ్ బాషా, సద్దాం, దాదాభాష, గంగయ్య, సాజిత్, జేబీబుల్లా, భాష, చాపాటి సాయి నారాయణ రెడ్డి తదితర పార్టీ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సిరివెళ్ల తాగునీటి సమస్యపై వైఎస్సార్‌సీపీ నేతల ఆందోళన

అధికారులకు ఫోన్ చేసి నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి

రేపు ఎంపీడీవో కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన

సిరివెళ్ల: (నంది పత్రిక) సిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న తాగునీటి సమస్యపై గత వారం రోజులుగా సోషల్ మీడియా, పత్రికల్లో వరుసగా వార్తా కథనాలు వెలువడుతున్నప్పటికీ నాయకులు స్పందించకపోవడంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో బుధవారం వైఎస్సార్‌సీపీ సర్పంచ్ అభ్యర్థి ముజాఫర్, మాజీ ఎంపీపీ వసీం ఇంతియాజ్, తదితరులు సిరివెళ్ల తాగునీటి కష్టాలను ప్రజలకు, అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు ఫోన్ చేసి కుంటలోకి నీటిని విడుదల చేసి నింపాలని కోరారు.దీనికి స్పందించిన అధికారులు నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. అయితే ఇప్పటివరకు కుంటలోకి నీరు చేరకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎంపీడీవో కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు వెల్లడించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిరివెళ్ల ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.



నేషనల్ వాటర్ అవార్డ్స్ పరిశీలకులు ఆర్ రాం ప్రసాద్ ఈఈ - నాగార్జున

బేతంచర్ల --డోన్ మండలాల పర్యటన.



బేతంచెర్ల నవంబర్ 18 (నంది పత్రిక). సంబంధిత సెంట్రల్ టీం అధికారులు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాను మర్యాద పూర్వకంగా కలిశారు.తదుపరి బుగ్గన వాటర్ ట్రీట్మెంట్ సందర్శించడం జరి గింది.మరియు మైక్రో కలిసి, తదుపరి బుగ్గాని పల్లె తండా వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను సందర్శించడ మైనది మరియు మైక్రో ఇరిగేషన్ ఎక్విప్మెంట్ ను,క్షేత్రస్థాయిలో పరిశీలించడ మైనది.అలాగే ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో వి.బి.జి.రామ్. జి కార్యక్రమంలో భాగంగా హార్టికల్చర్ రైతులతో చర్చించడం జరిగింది.ఈ పర్యటనలో భాగంగా సూర్య నారాయణపిడి డ్వామా మండల పరిషత్ అభివృద్ధి అధికారి,ఎం. ఫజుల్ రహిమాన్,బేతంచర్ల ఎపిఓ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు,వాటర్ గ్రిడ్ డి ఈ మరియు ఎఈ పీడీ , మైక్రో ఇరిగేషన్ మరియు ఎఈ మైక్రో ఇరిగేషన్ మొదలగువారు సదరు పర్యటన కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందని బేతంచెర్ల ఎంపీడీఓ ప్రకటన ద్వారా తెలిపారు.



బాల్యవివాహాలు చట్టరీత్య నేరం

చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోక్సో చట్టంపై అవగాహన

పిల్లల సంరక్షణ, రక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత : అధికారులు

బనగానపల్లె, నవంబర్ 18నందిపత్రిక బాల్యవివాహాలు చట్టరీత్య నేరమణి బనగానపల్లె ఇన్‌చార్జి సీడీపీఓ నాగ సుంకమ్మ తెలిపారు. బుధవారం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఇంచార్జ్ సి డిపి వో ఆధ్వర్యంలో బాల్యవివాహాల నివారణ, బాలల సంరక్షణ, చట్టపరమైన దత్తత విధానాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ విభాగం నుంచి లీగల్ ఆఫీసర్ సుదర్శన్, సోషల్ వర్కర్ ఓబుళమ్మ, ఔట్రీచ్ వర్కర్ సునంద కుమారి పాల్గొని పలు అంశాలపై అక్కడికి వచ్చిన వారికీ అవగాహన కల్పించారు.బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098, పోక్సో చట్టం తదితర అంశాలను వివరించారు. బాలల హక్కులను కాపాడటంతో పాటు, వారి సంరక్షణ, రక్షణకు బాలల సంరక్షణ విభాగం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. పిల్లలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా పిల్లలను దత్తత తీసుకునే విషయంలో చట్టబద్ధమైన విధానాలను మాత్రమే అనుసరించాలని, లీగల్ అడాప్షన్ ప్రక్రియకు సంబంధించిన నియమ నిబంధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణకు సంబంధించిన పలు ముఖ్యమైన విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యులు సూపరడెంట్ ఉమాదేవి శైలజ నాయక్ బనగానపల్లె సూపర్‌వైజర్లు శైలజ, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.



లేబర్ కోడ్ ల రద్దుకై చలో ఢిల్లీని జయప్రదం చేయండి.

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య.



బేతంచెర్లనవంబర్18(నందిపత్రిక). కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిసెంబర్ 1వ తేదీన తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని సంఘటిత, అసంఘటిత,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికు లందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య అన్నారు. బుధ వారం నాడు సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు బి రామాంజ నేయులు ఆధ్వర్యంలో గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాసే విధంగా,దశాబ్దాల కాలంగా పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి,కేవలం 4 లేబర్ కోడ్లుగా మార్చడం చాలా దుర్మార్గమని వారన్నారు. స్కీం వర్కర్లుగా ప్రజలకు,సమాజానికి నిరంతరం సేవలందిస్తున్న అంగన్వాడీ,ఆశ, మిడ్ డే మీల్స్, జాతీయ ఆరోగ్య మిషన్, తదితర రంగాలలో పనిచేసే కార్మికులను,కార్మికులుగా గుర్తించక పోగా,కనీస వేతనం అమలు చేయకుండా,సంక్షేమ పథకాలు వర్తింప జేయకపోవడం ఎంత వరకు న్యాయమని వారు ప్రశ్నించారు. అంతే గాకుండా గ్రామీణ ఉపాధిలో పనిచేస్తున్న కార్మికులను,కార్మికులుగా గుర్తించి,చట్టబద్ధమైన హక్కులను కల్పించక పోవడం, కార్మిక రంగంపై సవితి తల్లి ప్రేమ చూపించడ మేనని వారన్నారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ రంగాలలో పనిచేస్తున్న హమాలీ, ఆటో, లారీ,గిగ్గు వర్కర్లు వంటి వారికి,సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,కనీస వేతనంతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి,ప్రభుత్వ రంగాలలో ఖాళీగా ఉన్న పోస్టులలో,కార్మిక రంగాలలో పనిచేసే అర్హత గల వారికి ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్మిక హక్కులను కాపాడు కోవడానికి, ప్రతి రంగంలో పనిచేసే సంఘటిత,అసంఘటిత,కార్మిక రంగాల్లో పనిచేసే ప్రతి కార్మికుడు చైతన్య వంతులై,అధిక సంఖ్యలో తరలివచ్చి, ఢిల్లీని ముట్టడించే కార్యక్రమంలో పాల్గొని ఢిల్లీని స్పందింప జేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జె.శ్రీనివాసులు, రామకృష్ణ,డి.రాజు, శంకరాపురం నారాయణ, జలంధర్,ఇనూస్ భాష, బాలకృష్ణ,మద్దిలేటి,కిట్టు, నారాయణ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహానంది క్షేత్రంలో డీలక్స్ గది నిర్మాణానికి రూ.10 లక్షల విరాళం



మహానంది, నవంబర్ 18 (నంది పత్రిక):- ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో భక్తుల వసతి సౌకర్యార్థం నూతనంగా నిర్మిస్తున్న 'నందీశ్వర సదనం'లో ఒక డీలక్స్ గది నిర్మాణానికి భారీ విరాళం అందించారు. హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్ నగర్‌కు చెందిన వెంకట రంగం, రామసుబ్బమ్మ దంపతులు డీలక్స్ రూమ్ నిర్మాణానికి రూ. 10 లక్షల విరాళాన్ని ప్రకటించారు. బుధవారం మొదటి విడతగా రూ. 1 లక్ష నగదును దేవస్థానం ఈవో శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు దాతలను సన్మానించి, తీర్థప్రసాదాలు అందించారు.

శాలివాహన వనభోజన మహోత్సవ కరపత్రాలు విడుదల.

శ్రీ జంబులాపరమేశ్వరి దేవాలయంలో 29 న.



నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 18 (నంది పత్రిక) నంద్యాల పట్టణం శ్రీ జంబులాపరమేశ్వరి దేవాలయంలో ఈ నెల 29 న శాలివాహన వనబోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ సుధాకర్,సంఘం నాయకులు కరపత్రాలను విడుదల చేశారు. కార్తీక మాసం ను పురస్కరించుకొనిఈ నెల 29న నంద్యాల పట్టణంలోని శ్రీ జంబులా పరమేశ్వరి ఆలయంలో జరిగే వనభోజన కార్యక్రమానికి తెలంగాణ మాజీ డీజీపీ పూర్ణచంద్రరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, మహిళలకు వివిధ సాంస్కృతిక, క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి జిల్లాల నుంచి శాలివాహన కుమ్మర బంధువులందరూ కుటుంబ సమేతంగా హాజరై వనభోజన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని సంఘం నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు మద్దయ్య, స్టేట్ డైరెక్టర్ సుధాకర్, గౌరవ అధ్యక్షుడు బండల రాములు, ప్రధాన కార్యదర్శి కాలువ బలరాముడు, కోశాధికారి దస్తగిరి, నగర అధ్యక్షుడు గుర్నాథ్, నగర ప్రధాన కార్యదర్శి రంగస్వామి, నగర కోశాధికారి నాగభూషణంతో పాటు వెలుగోడు రంగస్వామి, దేవనగర్ జనార్ధన్, స్వామి, కోటేశ్వరావు, బేతంచెర్ల లక్ష్మన్న, సంజీవరాయుడు పాల్గొన్నారు.

గార్లదిన్నె గ్రామంలో వైసీపీకి షాక్.. ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరిన 20 కుటుంబాలు!



ఎమ్మిగనూరు నవంబర్ 18 (నంది పత్రిక) ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి గారి నివాసంలో గార్లదిన్నె గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. సుందరాజు, ఎస్. పేతురు, ఎస్. మాదన్న తదితరులు వైసీపీ నుంచి టీడీపీలో చేరగా, ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి గారు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు,ప్రజాపాలనకు ఆకర్షితులై టీడీపీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు, గౌరవం ఉంటాయని, పార్టీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఆదోనిలో మంచినీరు, వీధి దీపాల సమస్యలు పరిష్కరించాలి.

మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలి

సీపీఎం నాయకుల వినతి.

ఆదోని నంది పత్రిక ప్రతినిధి ఆదోని పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి, 19వ వార్డు కౌన్సిలర్ లక్ష్మన్న కోరారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్‌ను కలిసి ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో నాలుగు రోజులకు ఒకసారి మాత్రమే మంచినీటి సరఫరా జరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వేసవి, తాగునీటి అవసరాల దృష్ట్యా ప్రజలకు క్రమం తప్పకుండా మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు చీకట్లోనే ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. వీధి దీపాల సమస్యను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు.రెండవ ముంబైగా పేరొందిన ఆదోని పట్టణంలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలైన మంచినీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్యంపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సీపీఎం నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలపై మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ సానుకూలంగా స్పందిస్తూ, పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గోపాల్, తిప్పన్న, కృష్ణమూర్తి, నాగరాజు, వెంకటేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు, గోనెగండ్ల మండలాలను కరువు మండలాలుగా ప్రకటించండి : డా మాచాని సోమనాథ్





ఎమ్మిగనూరు నవంబర్ 18(నంది పత్రిక) ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ఎమ్మిగనూరు, గోనెగండ్ల మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి భరత్ గుప్తా గారిని కర్నూలు లోని వారి స్వగృహంలో రాష్ట్ర టీడీపీ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి డా .మాచాని సోమనాథ్ కలిసి వినతి పత్రం అందివ్వడం జరిగినది. ఈ సందర్భంగా డా .మాచాని సోమనాథ్ మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇటీవల కాలంలో ప్రభుత్వం కొన్ని మండలాలను మాత్రమే కరువు మండలాల కింద చేర్చడం జరిగిందని అందులో భాగంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని నందవరం మండలాని కరువు మండలంగా ప్రకటించారని ఎమ్మిగనూరు, గోనెగండ్ల మండలాలను కూడా కరువు మండలాల జాబితా కింద చర్చి కరువు కోరల్లో నుండి రైతులను కాపాడాలని రాష్ట్ర మంత్రి వర్యులు గారికి మెమోరండం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు టీజి భరత్ సానుకూలంగా స్పందించి సంబంధిత శాఖా అధికారులకు సిఫారసు చేస్తానని చెప్పడం జరిగినది.

పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 18 నంది పత్రిక ఆళ్లగడ్డ మండలం పెద్ద కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి యు నాగరాజ్ వారి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల నుంచి సభ్యత్వము నమోదు చేయించుకోవడమైనది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వారికి ఉన్న సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురావడం అయినది ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవి రమణయ్య జిల్లా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ ఎస్ ఎం భాష, ఈ ఎస్ఎం మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు శ్రీనివాసులు వివి నారాయణరెడ్డి సాయి ప్రసాద్ రెడ్డి చెన్నయ్య సంజీవ రాయుడు రామకృష్ణ మధు ప్రసన్న తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

మార్కెట్ యార్డ్ లోని వేర్ హౌస్ ను రైతులకు అందుబాటులోకి తెస్తాం

- ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ మైలేరి సురేఖ



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 18, నంది పత్రిక ఆళ్లగడ్డ కోర్టు ఎదురుగా వున్న వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని వేరు హౌస్ ను రైతులకు అందుబాటులోకి తెస్తామని ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ మైలరి సురేఖ తెలిపారు. బుధవారం మార్కెట్ యార్డ్ ప్రహరీ గోడలను, వేరే హౌస్ ను ఆమె పరిశీలించారు. అనంతరం మార్కెట్ యార్డ్ లో ఖాళీగా ఉన్న గోడౌన్ లను ప్రజలకు అందుబాటులో తీసుకురావడానికి తగిన సూచనలు సలహాలను సంబంధిత మార్కెట్ యార్డ్ అధికారుల నుంచి తెలుసు కున్నారు, త్వరలో కూటమి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను కలిసి ఆమె సహకారంతో ఖాళీగా ఉన్నటువంటి వేర్ హౌస్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు చేపడతామన్నారు. అలాగే పడిపోయిన ప్రహరీ గోడలను కూడా త్వరలో నిర్మిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం రైతులుగా అండగా ఉంటుందని ఆమె తెలిపారు. ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పెద్ద సంఖ్యలో తరలిరావాలి.

సీఐటీయూ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ల విడుదల.



ఆదోని నంది పత్రిక ప్రతినిధి డిసెంబర్ 1న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పీఎస్ గోపాల్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను సీఐటీయూ నాయకులు విడుదల చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 రకాల పాత కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, వైద్య ఖర్చులు, పిల్లల విద్యా ఖర్చులను దృష్టిలో ఉంచుకుని కార్మికులకు కనీస వేతనం రూ.42,000గా నిర్ణయించి అమలు చేయాలని కోరారు.అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అప్పటివరకు వారికి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ, ఆటో, కాంట్రాక్ట్ తదితర అసంఘటిత రంగ కార్మికులందరికీ సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని, కనీస వేతన చట్టాన్ని రూపొందించాలని కోరారు.అలాగే పెన్షన్‌దారులకు కనీస పెన్షన్ రూ.21,000 అందించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఓటు హక్కుకు సంబంధించిన సమస్యలకు కారణమవుతున్న ఎస్ఐఆర్‌ను రద్దు చేయాలని కోరారు.కార్మికుల కనీస వేతనం, కనీస ఆదాయం, కనీస పెన్షన్, ఉద్యోగ భద్రత, కార్మికులుగా గుర్తింపు, కాంట్రాక్ట్ ఉద్యోగాల పర్మినెంట్ వంటి డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 1న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమానికి సీఐటీయూ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ నాయకులు డి.లక్ష్మన్న, సి.మొక్కన్న, డి.కృష్ణమూర్తి, నాగేంద్ర, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల అభివృద్ధే లక్ష్యంగా తంబాబావీధిలో కూటమి ఎన్నికల ప్రచారం

కూటమి అభ్యర్థి జే. రంగమ్మకు మద్దతుగా ప్రచారం నిర్వహించిన మంచూరు సూర్యనారాయణ రెడ్డి



పోరుమామిళ్ల, నవంబర్ 18:(నంది పత్రిక) పోరుమామిళ్ల పట్టణ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా తంబాబావీధిలో కూటమి అభ్యర్థి జే. రంగమ్మకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొని స్థానిక ప్రజలను కలిశారు.ఈ సందర్భంగా పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన, మెరుగైన రహదారులు, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి వార్డులో ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టడమే లక్ష్యమని తెలిపారు. పోరుమామిళ్లను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొంటూ, కూటమి అభ్యర్థి జే. రంగమ్మకు మద్దతు తెలపాలని ప్రజలను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రెండో విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్లకు తొలిరోజు మంచి స్పందన

సర్పంచ్ స్థానాలకు 366, వార్డు సభ్యుల స్థానాలకు 765 నామినేషన్లు దాఖలు

19, 20 తేదీల్లోనూ నామినేషన్ల స్వీకరణ

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి



కడప, బ్యూరో చీఫ్ నవంబర్ 18 నంది పత్రిక: జిల్లాలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా.. బుధవారం తొలిరోజు జిల్లాలోని 13 మండలాల్లో సర్పంచ్ స్థానాలకు 366 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 765 నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు.రెండో విడత ఎన్నికలకు సంబంధించి ఈ నెల 18, 19, 20 తేదీల్లో నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందని కలెక్టర్ వెల్లడించారు. అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్లు దాఖలు చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద తగిన సిబ్బందిని నియమించి, ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.మండలాల వారీగా సర్పంచ్ స్థానాలకు సీకే దిన్నెలో 21, చింతూరులో 20, కమలాపురంలో 16, పెండ్లిమర్రిలో 18, వల్లూరులో 23, పులివెందులలో 20, చక్రాయపేటలో 46, తొండూరులో 21, లింగాలలో 51, సింహాద్రిపురంలో 18, వేములలో 36, వేంపల్లిలో 34, వీఎన్ పల్లిలో 42 నామినేషన్లు దాఖలయ్యాయి.అదేవిధంగా వార్డు సభ్యుల స్థానాలకు సీకే దిన్నెలో 20, చింతూరులో 25, కమలాపురంలో 42, పెండ్లిమర్రిలో 77, వల్లూరులో 52, పులివెందులలో 32, చక్రాయపేటలో 63, తొండూరులో 42, లింగాలలో 104, సింహాద్రిపురంలో 65, వేములలో 75, వేంపల్లిలో 106, వీఎన్ పల్లిలో 62 నామినేషన్లు నమోదయ్యాయి. మిగిలిన రెండు రోజులు కూడా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు అప్రమత్తంగా ఉంటూ, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నామినేషన్ల స్వీకరణ సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #2-189, journalist colony, lakshmi narasimha swamy temple back side, Pulivendula Town, Y.S.R Kadapa District, Andhra Pradesh -PinCode:-516390, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:- APTEL/26/A6827 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

విలేకరి సెల్ ఫోన్ ను ధ్వంసం చేసిన టిడిపి మూకలు



కడప రూరల్ నవంబర్ 18 (నంది పత్రిక రిపోర్టర్) జిల్లాలోని వేంపల్లె గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండవ విడత ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియలో టిడిపి మూకలు వేంపల్లెకు చెందిన యవదర్శిని విలేకరి నాగేంద్ర సెల్ ఫోన్ ను పగుల కొట్టారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమీపంలో ఉన్న సచివాలయం 4లో వేంపల్లె పంచాయతీకి చెందిన నామినేషన్ల ప్రక్రియ జరుగుతుండడంతో విధి నిర్వహణలో యవదర్శిని విలేకరి నాగేంద్ర టిడిపి మూకలు బిడ్డాల మిట్ట ప్రాంతాలోని నామినేషన్ల కేంద్రం వద్ద పెట్రోలు బాటిల్ లు, కర్రలు చేతిలో పట్టుకొని ఉన్న ఫోటోలను తీస్తుండగా ఒక్క సారిగా టిడిపికి చెందిన అల్లరి మూకలు వచ్చి విలేకరి పై దాడి చేసి అతని చేతిలో ఉన్న సెల్ ఫోన్ ను లాక్కొని పగుల కొట్టడం జరిగింది. దీంతో సెల్ ఫోన్ పగిలి పోయి పనికి రాకుండా పోయింది.

తడకనపల్లె సర్పంచ్ అభ్యర్థిగా షేక్ శంషాద్ నామినేషన్



కర్నూల్ సిటీ నంది పత్రిక కల్లూరు మండలం తడకనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తెలుగుదేశం మద్దతుదారులు షేక్ శంషాద్ నామినేషన్ వేశారు. అలాగే సర్పంచ్ స్థానానికి డమ్మీ అభ్యర్థిగా షేక్ సలీమా మరో నామినేషన్ వేశారు. పంచాయతీలోని 12 వార్డు లకు తెలుగుదేశం మద్దతుదారులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. కార్యక్రమంలో తడకనపల్లె, వామసముద్రం ఓబులాపురం తండ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పొదుపు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు

కల్లూరు మండలంలో సర్పంచ్ స్థానాలకు ఏడు మంది అభ్యర్థుల నామినేషన్

చిన్నటేకూరు, పెద్దటేకూరు క్లస్టర్ లను సందర్శించిన ఆర్డిఓ సందీప్ కుమార్



కర్నూలు సిటీ నంది పత్రిక కల్లూరు మండలంలో సర్పంచ్ రెండవ విడత గ్రామ పంచాయతీ ఎలక్షన్లో భాగంగా మొదటిరోజు బుధవారం 7 క్లస్టర్లలో నామినేషన్లు స్వీకరించారు. కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్ పెద్దటేకూరు క్లస్టర్ చిన్నటేకూరు క్లస్టర్ ను విజిట్ చేసారు. అక్కడ ఏర్పాట్లపై ఆర్వోలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ఆర్ఓకు తెలిపారు. సర్పంచ్ స్థానాలకు 7 మంది , వార్డ్ నెంబర్లు స్థానాలకు 36 మంది నామినేషన్లు వేశారు అని ఆర్వో శ్రీనివాసులు తెలిపారు.

రాయలసీమ 98 వ ఆత్మగౌరవదినోత్సవం

రాయలసీమ ఉద్యమ యువ నాయకులు సీమ కృష్ణ రాథోడ్



కర్నూలు సిటీ నంది పత్రిక రాయలసీమ నామకరణ దినోత్సవం సందర్భంగా రాయలసీమ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి నామకరణ దినోత్సవాన్ని బుధవారం విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలసీమ ఉద్యమ యువ నాయకులు సీమ కృష్ణ రాథోడ్ మాట్లాడుతూ 1928 నవంబరు 17,18 తేదీలన నంద్యాల పట్టణంలో "ఆంధ్రమహాసభ" సభలు జరిగాయని ,ఈ రెండు రోజుల సభలలొ 17 న ఆంధ్రరాష్ట్రీయసభ , ఆంధ్రమహాజనసభ, ఆంధ్ర సర్వపక్ష సమావేశసభలు జరిగాయన్నారు. 18 న ఉదయం "ప్రథమ దత్తమండల సమావేశం" ప్రారంభమయిందని ఈ సభకు కె. శరభారెడ్డి సభ ఆహ్వాన సంఘం అధ్యక్షుడు కాగా,కడప కోటిరెడ్డి అధ్యక్షతన కొనసాగిందన్నారు.ఈ సభలో అనేక రాయలసీమ సమస్యలు చర్చకు వచ్చాయని ఇదే సందర్భంలో చిలుకూరి నారాయణరావు (అనంతపురం కాలేజి అధ్యాపకులు,(శ్రీకాకులం వాసి) ఈ ప్రాంతానికి దత్తమండలం బదులు "రాయలసీమ" అని ఉంటే బాగుంటాదని ప్రతిపాదించాడన్నారు.ఈ ప్రాంత ఆత్మగౌరవానికీ ప్రతీకగా రాయలసీమ పేరును సీమవాసులందరు ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ పేరునే పప్పూరు రామచార్యులతో పాటు,మిగతా సీమ నాయకులు వ్యాప్తి లోకి తీసుకొచ్చారు.దత్తమండలం నుండి రాయసీమ గా మారిన ఆ దినాన్ని "రాయలసీమ ఆత్మగౌరవదినం"గా బావిద్దామని తెలియజేశారు న్నారు.ఈ కార్యక్రమంలో గణేష్ మహేష్,సన్ని, మహిధర్, మహేష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

కిమ్స్ కడల్స్‌లో ఘనంగా ప్రపంచ ప్రీ మెచ్యూరిటీ దినోత్సవ వేడుకలు

గత ఏడేళ్లలో కిమ్స్ ఆసుపత్రిలో జన్మించి, చికిత్స పొందిన ప్రీ మెచ్యూర్ చిన్నారులు

వారి కుటుంబాలతో ప్రత్యేక కార్యక్రమం

పాటలు, నృత్యాలు, ఫ్యాషన్ షో తదితర వినోద కార్యక్రమాలు

నెలలు నిండకుండానే పుట్టినా.. సరైన వైద్య సంరక్షణతో ఆరోగ్యంగా ఎదగవచ్చనే సందేశం



కర్నూలు సిటీ నంది పత్రిక నెలలు నిండకముందే పుట్టిన శిశువులకు సకాలంలో వైద్య చికిత్స, అత్యాధునిక నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్, సరైన పోషకాహారం, తల్లిదండ్రుల భాగస్వామ్యం, నిరంతర వైద్య పర్యవేక్షణ అందిస్తే సాధారణ జీవితాన్ని అస్వాధించవచ్చని కిమ్స్ కడల్స్ సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రీషన్ డా గోవర్ధన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ ప్రీ మెచ్యూరిటీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కిమ్స్ కడల్స్ కర్నూలు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత ఏడేళ్లలో కిమ్స్ ఆసుపత్రిలో నెలలు నిండకుండానే జన్మించి, వైద్యుల ప్రత్యేక పర్యవేక్షణలో చికిత్స పొందిన చిన్నారులు, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, డా నవీద్, డా ఫణిభూషణ్, డా భారతి, హాస్పిటల్స్ సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీనంగా జన్మించి, ఎన్నో ఆరోగ్య సవాళ్లను అధిగమించిన చిన్నారులు నేడు ఆరోగ్యంగా, చురుగ్గా ఎదగడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. సరైన వైద్య సంరక్షణ, కుటుంబ సభ్యుల సహకారం ఉంటే ప్రీ మెచ్యూర్ పిల్లలు కూడా ఇతర చిన్నారుల మాదిరిగానే ఆరోగ్యంగా ఎదిగి, చదువులోనూ, ఇతర రంగాల్లోనూ రాణించగలరనే భరోసాను తల్లిదండ్రులకు వస్తుందన్నారు. నెలలు నిండకుండానే జన్మించిన చిన్నారులు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, వారికి అవసరమైన ప్రత్యేక వైద్య సంరక్షణపై అవగాహన కల్పించారు. చిన్నారుల కోసం పాటలు, నృత్యాలు, ఫ్యాషన్ షోతో పాటు పలు వినోదభరిత కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ప్రీ మెచ్యూర్ పిల్లల తల్లిదండ్రులు ఒకరినొకరు కలుసుకుని, తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు తమ పిల్లల ఎదుగుదల, విజయాలను ఆనందంగా పంచుకున్నారు. ప్రస్తుతం నెలలు నిండకుండానే జన్మించిన శిశువుల సంరక్షణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న తల్లిదండ్రులకు ఈ చిన్నారుల ఎదుగుదల స్ఫూర్తినిస్తుందని నిర్వాహకులు తెలిపారు. నెలలు నిండకముందే పుట్టడం అనేది వారి జీవిత ప్రయాణంలో ఒక ఆరంభం మాత్రమేనని, అది వారి భవిష్యత్తుకు పరిమితి కాదనే ఆశావహ సందేశాన్ని ఈ వేడుకలు అందించాయి.

ఆదేశాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

ప్రతిరోజూ ఒక పారిశుద్ధ్య డివిజన్‌లో పూర్తిస్థాయి తనిఖీలు

గుజరీ వ్యాపార స్థలం ఎదుట అపరిశుభ్రత.. రూ.10 వేల జరిమానా

నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



కర్నూల్ సిటీ నంది పత్రిక నగరంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణకు సంబంధించి ఉన్నతాధికారులు జారీ చేసే ఆదేశాలను క్షేత్రస్థాయిలో తక్షణమే అమలు చేయాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం, అలసత్వం వహించినా కఠిన చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. బుధవారం 16వ పారిశుద్ధ్య డివిజన్ పరిధిలోని స్టాంటన్‌పురం, కొండారెడ్డి నగర్, బాలాజీ నగర్, వీనస్ కాలనీ, వెంకటరమణ కాలనీ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు.కొన్ని వీధుల్లో పారిశుద్ధ్య పనులు చేపడుతున్న కార్మికుల వద్ద శుభ్రం చేసిన చెత్తను తొలగించేందుకు డస్ట్‌బిన్లు లేకపోవడాన్ని గమనించిన కమిషనర్, సంబంధిత పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్, సెక్రటరీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారులను శుభ్రం చేసిన అనంతరం చెత్తకుప్పలను వెంటనే తొలగించాలని, లేనిపక్షంలో గాలికి చెత్తాచెదారం చెల్లాచెదురవుతుందని స్పష్టం చేశారు. మొదటి రోజు నుంచే ఈ విషయంపై ఆదేశాలు ఇస్తున్నప్పటికీ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.అదేవిధంగా కొండారెడ్డి నగర్‌లోని గుజరీ వ్యాపార స్థలం ఎదుట చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి, సంబంధిత వ్యాపారికి రూ.10 వేల జరిమానా విధించాలని ఆదేశించారు. ప్రతిరోజూ ఒక పారిశుద్ధ్య డివిజన్‌లో సంబంధిత ఇన్‌స్పెక్టర్‌ను వెంటబెట్టుకుని పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తానని తెలిపారు. పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్లు సైతం తమ పరిధిలో సెక్రటరీలు చేపట్టాల్సిన పనులపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తూ సిబ్బందికి తగిన దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు.అనంతరం రామలింగేశ్వర నగర్ పార్కును సందర్శించి, అక్కడికి వచ్చిన పాదచారులతో మాట్లాడారు. ఉదయం వేళ మహిళల సౌకర్యార్థం మరో గంట పాటు పార్కును తెరిచి ఉంచాలన్న వారి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పార్కులో అవసరమైన మరమ్మతులు కూడా చేపట్టాలని సూచించారు.అనంతరం పరిమళ నగర్‌లోని అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. క్యాంటీన్ వెలుపల వాహనాలు అస్తవ్యస్తంగా నిలిపి ఉంచడంపై అసహనం వ్యక్తం చేస్తూ, రహదారికి ఎలాంటి ఆటంకం కలగకుండా వాహనాలను క్రమపద్ధతిలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడు కేసు నిందితుడికి కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స వైద్య చికిత్స అనంతరం డిశ్చార్జ్

కర్నూలు సిటీ నంది పత్రిక అనంతపురం జిల్లా రాప్తాడు లో జరిగిన బాలిక హత్య కేసుకు సంబంధించి చికిత్స నిమిత్తం వచ్చిన వ్యక్తికి కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని కార్డియాలజీ విభాగం ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించడం జరిగింది.

సదరు వ్యక్తి 13-11-2026వ తేదీ రాత్రి 11:51 గంటలకు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చేరారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో రెండు కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో పాటు, కుడి కాలును మోకాలి పైభాగం వరకు తొలగించిన అనంతరం శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తాయి. పరీక్షల్లో ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డకట్టే సమస్య (యాక్యూట్ పుల్మనరీ త్రోంబోంబోలిజం) ఉన్నట్లు నిర్ధారణ కావడంతో కార్డియాలజీ విభాగానికి తరలించి చికిత్స అందించారు.కార్డియాలజీ వైద్య బృందం అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, యాంటీకోగ్యులేషన్ చికిత్సతో పాటు ఇతర వైద్య సేవలు అందిస్తూ రోగి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించింది.చికిత్స అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండటంతో 18-11-2026వ తేదీన వైద్యుల సూచనల మేరకు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేయడం జరిగింది. డిశ్చార్జ్ సమయంలో మూడు నెలల పాటు వైద్యులు సూచించిన మందులను వైద్యుల సూచనల ప్రకారం వాడాలని, తదుపరి వైద్య పరీక్షల కోసం అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాల కార్డియాలజీ విభాగంలో ఫాలోఅప్‌కు హాజరుకావాలని సూచించడం జరిగింది. ఈ వైద్య సేవలను కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల కార్డియాలజీ విభాగం వైద్య బృందం అందించింది.

ఫస్ట్ ఎయిడ్ కేంద్రాల సభ్యులకు ప్రభుత్వ సూచనల అవగాహన సదస్సు

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి యుగంధర్



కడప నవంబర్ 18 (నంది పత్రికరిపోర్టర్) కడప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యుగంధర్ ప్రజల ఆరోగ్య మునకు సంబం ధించి జిల్లాలో ప్రథమ చికిత్స కేంద్రాలు నడుపుతున్న వారందరూ పాటించవల సినటువంటి నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం 20-11-2026 శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు కడప చిన్నచౌక్ ఏరియాలోని నిర్మల ఫార్మసీ కాలేజీ దగ్గర కెమిస్ట్ భవనం నందు జరుగునని, అందరూ హాజరు కావలె నని మీడియా విభాగం నుండి డెమో భారతి తెలియపరచడమైనది. కావున ప్రతి ఒక్క ప్రథమ చికిత్స కేంద్రం వారు ఈ మీటింగ్ కు హాజరై విజయ వంతం చేయవలసిందిగా తెలియజేయడమైనది.

శిరివెళ్ల మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలుగా సూర లక్ష్మీదేవి గారిని ఎంపిక చేసిన భూమా.

30 సంవత్సరాల అనంతరం సూర రామాకు సముచిత స్థానం కల్పించిన భూమా.



శిరివెళ్ల :-(నంది పత్రిక) శిరివెళ్ల మండలంలో సూర రామ పేరు తెలియని వారు ఉండరు. మండల కేంద్రంలో సూర రామ యొక్క రాజకీయ ప్రస్థానం గౌరవ మాజీ రాయలసీమ రాజకీయ నేత దివంగత నంద్యాల ఎంపీ భూమా నాగిరెడ్డి గారు దివంగత శాసన సభ్యురాలు భూమా శోభా నాగిరెడ్డి గారి రాజకీయ ప్రస్థానం నుండి వారి వెంట నడిచి వారి అడుగుజాడల్లో పరిపాలనలో తాను ఒకరై ఎన్ని ఆటుపోటులు ఎదురైనా కష్ట నష్టాలు ఎదురైనా భూమా కుటుంబం వెంటే నడిచిన సూర రామ గారికి నేడు గౌరవ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారు భార్గవ్ రామ్ గారు భూమ జగత్ విక్యాత రెడ్డి గారు కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారు సముచిత స్థానం కల్పించారు. సూర రామ గారి సతీమణి లక్ష్మీదేవి గారిని ఎంపీటీసీ బరిలో నిలిచి భూమా ఆశీస్సులతో ఘనవిజయం సాధించడంతో భూమా కుటుంబం సూర రామ దంపతులకు మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులుగా ఎంపిక చేశారు. దశాబ్దాల కాలం పాటు భూమా కుటుంబాన్ని నమ్ముకొని రాజకీయ రంగంలో ఉన్నందుకు నేడు సముచిత స్థానం కల్పించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారు భార్గవ్ రామ్ గారు జగత్ విఖ్యాత రెడ్డి గారు మరియు కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారికి సూర రామ దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలుగా ఎంపిక అయినటువంటి సూర లక్ష్మీదేవి రామ గారు నేడు గురువారం 19న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు శిరివెళ్ల మండల తెలుగుదేశం పార్టీ ప్రముఖులు తెలియజేశారు.

భారతీయ విజ్ఞాన వ్యవస్థ ప్రపంచానికి మార్గదర్శకం

డాక్టర్ పసుపులేటి శంకర్



కడప నవంబర్ 18 (నంది పత్రిక రిపోర్టర్) భారతీయ విజ్ఞాన వ్యవస్థ ప్రపంచానికి మార్గదర్శ కమైనదని శ్రీ సరస్వతి విద్యాపీఠం కడప విభాగ్ ఉపాధ్యక్షులు, డాక్టర్ పసుపులేటి శంకర్ అన్నారు. కడప నగరం లోని యోగి వేమన విశ్వావిద్యాలయ మందు బుధవారము అన్నమయ్య సెనేట్ హాల్ లో జాతీయ స్థాయి భారతీయ విజ్ఞాన వ్యవస్థ సెమినార్ జరిగింది. సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు నేటి పోటీ ప్రపంచములో రాణించాలంటే చదువుతో పాటు సమాజ స్థితిగతుల పట్ల మంచి అవగాహనక లిగిఉండాలని అన్నా రు.హైద రాబాద్ లోని మల్లారెడ్డి విశ్వావి ద్యాలయానికి చెందిన స్వయం ప్రతిపత్తి పొందిన మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఉదయం జరిగిన విద్యార్థుల ఒరియంటేషన్ కార్యక్రమానికి డాక్టర్ శంకర్ ను ముఖ్య అతిధిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు నచ్చిన విభాగములోని అంశాల పట్ల సాధన చేసి శోధన వైపు అడుగులు వేసిన భారత రత్నాలుగా ప్రకాశించగలరన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడి ఎలా ఆదిగమించా లి,వ్యక్తిత్వ వికాస నైపుణ్యం పెంపొందిం చుకునే మార్గాలు, నాయకత్వ. లక్షణాలు, సమయపాలన గురించి వివరించినప్పుడు విద్యార్థులలో మంచి స్పందన వచ్చింది.లిభారత దేశ విజ్ఞాన వ్యవస్థ అమోఘమైనదని భారత ప్రభుత్వము భారతీయ విజ్ఞాన వ్యవస్థ అనే సంస్థను 2020 అక్టోబర్ 5 న స్థాపించడము శు భపరిణామమన్నారు. విద్యా వ్యవస్థ ఏకీకరణ, వేగవంతమైన సాంకేతిక అభివృద్ధి,పర్యావరణ సంక్షోభం, సాంస్కృతిక ఏకీకరణ, మానసిక ఆరోగ్య సమస్యల సమతుల్యత కోసం శ్రమించే ఈ సంస్థ భావి భారత యువతకు మంచి దిశా నిర్దేశం చేయగలదన్నారు. మనదేశములోని మహర్షులు దర్శించి రచించిన నాటి గ్రంధాలు నేటికీ ప్రామాణికాలుగా ఉన్నాయన్నారు. వైద్యరంగములో చరకులు, శుశ్రుతుల వారి పేర్లు ముందు వరసలో వుంటాయన్నారు. కావేరి నది మీద కరికాళచోళులవారు 1850 సంవత్సరాల క్రింద నిర్మించిన రాతి ఆనకట్ట ప్రపంచములో మొదటిది అయినా నేటికీ చెక్కుచెదరకుండా 10 లక్షల ఎకరాలకు నీరందిస్తున్నదని వివరించారు. మిహిరాచార్యుల వారి బృహత్ సంహిత గ్రంధము వ్యవసాయ,భూగోళ,ఖగోళ,జ్యోతిష్య, గణిత శాస్త్రాల అధ్యాయనానికి అద్భుతమైన గ్రంధమన్నారు. భూకంపాలు ఎప్పుడు వస్తాయి, మేఘోత్పత్తి ఎలా జరుగుతుంది, వ్యవసాయం లో రైతులు ఆషాడ మాసం పూర్వషాడ లేదా ఉత్తరాశాడ నక్షత్రములో విత్తనాలు చల్లాలన్న విషయము, భూమిలో నీరు ఎక్కడ ఎంత లోతులో ఉంటుందనే విషయము ఈ గ్రంధం లో ఉన్నాయని వివరించారు. భాస్కరా చార్యుల వారు తన కుమార్తె పేరున రచించిన లీలావతి గణితము ప్రపంచ బాషలలోకి తర్జుమా చేయబడిందన్నారు. ఆర్యభట్ట వారి రచనలు, ఆవిష్కరణలు సున్నాను కనిపెట్టిన విధానము శాస్త్ర రంగాన్ని మార్చివేశాయన్నారు. చాణక్యుని అర్థశాస్త్రము నేటికీ ఆదర్శప్రాయమన్నారు. కైలాస మందిరము, భృహదీశ్వర,పూరి,హంపి దేవాలయల నిర్మాణాలు నేటి ఇంజినీరింగ్ వ్యవస్థకు సవాలుగా ఉన్నాయన్నారు. బేలూరు హాలిబేడు లోని శిల్పాలలోని రాళ్లలో సరిగమపదనిసలు పలికించి శిల్ప శాస్త్రములో ఆద్యులము అని నిరూపించుకున్నామన్నారు. ప్రపంచములో తక్షశిల తొలివిశ్వావిద్యాలయమన్నారు. ఇంగ్లాండ్ లో 1811 లో తొలి పాఠశాల ఏర్పాటు చేసేనాటికి భారతదేశములో 732000 గురుకులాలు ఉన్నాయన్నారు. అమెరికా అంతరిక్ష నాసా సంస్థ అంగారక గ్రహం పైన నీరు ఉందని 2015 లో ప్రకటించింది. మిహిరులవారు బృహత్ సంహితలో అశీగారకుని మీద నీటితో పాటు ఇనుము కూడా ఉందన్నారు. 1903 లో రైట్స్ సోదరులు విమానం ఎగురవేయడం కంటే ముందు 1898 లో మనదేశానికి చెందిన శివకర్ బాపూజీ తల్పడే విమానం ఆకాశములో నడిపారన్నారు. సాహిత్యం లో శ్రీ రామాయణము శ్రీ మహాభారతము ముందు రచనలు ఎప్పుడు వినలేదన్నారు . ప్రపంచము పదార్థాలపై పరిశోదనలు చేస్తే భారత దేశము యాదార్థలపై చేసిందన్నారు. ప్రపంచము వస్తువుల గురించి విచారిస్తే భారత దేశము వాస్తవాల గురించి విచారిస్తున్నదన్నారు. సర్వేజనా సుఖినోభవంతు అనే విజ్ఞానం ఒక్కభారత్ దేశములో ఉంది అందుకే కరోనా సమయములో ప్రపంచములోని పలు దేశాలకు కరోన వాక్సిన్ ఉచితంగా అందించాము. భారతీయ విజ్ఞాన వ్యవస్థ మరింత బలపడాలన్న ప్రచారం జరగాలంటే సంస్కృత భాష పరిధ విల్లాలని అన్నారు. విద్య, వైద్య, ఆయుర్వేదం, వ్యవసాయం, ఖగోళ,భోగోళ తదితర అంశాల గురించి శంకర్ వివరించారు. చివర కళాశాల యాజమాన్యం డాక్టర్ శంకర్ ను ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో యోగివేమన విశ్వావిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసేందుకు అవసరమైన అన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు. కామర్స్ డిపార్టుమెంటు ప్రిన్సిపాల్ రఘునాథ రెడ్డి హెచ్ ఓ డి సుబ్బారాయుడు , కళాశాల అన్ని విభగాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

రాప్తాడు బాలిక ఒక ఫైటర్.. త్వరలోనే కోలుకుని వస్తుంది: మంత్రి నారా లోకేష్





మానసికంగా, శారీరకంగా పూర్తిగా కోలుకునే వరకు అండగా ఉంటానని మంత్రి భరోసా

త్వరలోనే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందన్న వైద్యులు

బాలిక ఆరోగ్య పరిస్థితిపై మణిపాల్ ఆసుపత్రి వైద్యులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లోకేష్ సమీక్ష

బాలిక ప్రాణాలు కాపాడిన వైద్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి

అమరావతి బ్యూరో చీఫ్ నవంబర్ 18 నంది పత్రిక

ఆ బాలిక ఒక ఫైటర్.. ఎంతో ధైర్యంగా ప్రాణాలతో పోరాడింది. ఇప్పుడు అదే ధైర్యంతో కోలుకుంటోంది. త్వరలోనే ఆరోగ్యంగా ఇంటికి తిరిగి వస్తుంది. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయితే మా బాధ్యత తీరిపోయినట్లు కాదు. తను పూర్తిగా కోలుకుని, మళ్లీ మునుపటిలా నవ్వుతూ, సంతోషంగా సాధారణ జీవితాన్ని గడిపే వరకు తనదే బాధ్యత అని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. రాప్తాడులో జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడి బెంగళూరు మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక ఆరోగ్య పరిస్థితిపై మంత్రి లోకేష్ ప్రత్యేకంగా ఆరా తీశారు. ఉండవల్లి నివాసం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్యులతో మాట్లాడారు. బాలిక ఆరోగ్యంలో వస్తున్న మార్పులు, ప్రస్తుతం అందిస్తున్న చికిత్స, డిశ్చార్జ్ అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరంగా తెలుసుకున్నారు. బాలిక వేగంగా కోలుకుంటోందని వైద్యులు చెప్పడంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.

మా అమ్మాయి మళ్లీ నవ్వుతోంది.. నడుస్తోంది!

బాలిక ఆరోగ్యంలో గణనీయమైన మెరుగుదల కనిపిస్తోందని మణిపాల్ ఆసుపత్రి వైద్యులు మంత్రి లోకేష్‌కు వివరించారు. ప్రస్తుతం వెంటిలేటర్ అవసరం లేకుండానే శ్వాస తీసుకుంటోందని, ఆక్సిజన్ స్థాయిలు స్థిరంగా ఉన్నాయని తెలిపారు. నోటి ద్వారా ఆహారం తీసుకుంటోందని, ప్రధాన గాయాలు మానిపోయాయని చెప్పారు. కుట్లు తొలగించామని, చిన్నపాటి గాయాలకు చికిత్స కొనసాగుతోందని వివరించారు. బాలిక ఇప్పుడు ఇతరుల సహాయంతో నెమ్మదిగా నడుస్తోందని, గతంతో పోలిస్తే ఎక్కువ అడుగులు వేస్తోందని తెలిపారు. కుడిచేత్తో నీళ్ల గ్లాసు పట్టుకునే స్థాయికి చేరుకుందని, పెన్ను పట్టుకుని రాయడానికి అవసరమైన శిక్షణ కూడా ప్రారంభించామని చెప్పారు. గతంలో జరిగిన విషయాలను గుర్తుచేసుకోగలుగుతోందని వివరించారు. రెండు రోజుల క్రితం నవ్వమని అడిగితే ఆ అమ్మాయి నవ్వింది. ఆ నవ్వు చూసి మాకెంతో సంతోషం కలిగింది. తనలో ఆత్మవిశ్వాసం పెరుగుతోంది. బాలిక నిజంగా ఒక ఫైటర్ అని వైద్యులు చెప్పడంతో మంత్రి లోకేష్ భావోద్వేగానికి లోనయ్యారు.

డిశ్చార్జ్‌తో మా బాధ్యత ముగియదు!

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. "ఆ అమ్మాయి మన బిడ్డ. తను ఎదుర్కొన్న బాధను మాటల్లో చెప్పలేం. ఇంత చిన్న వయసులో అంతటి బాధను అనుభవించినా ఎంతో ధైర్యంగా పోరాడింది. తనను మళ్లీ మామూలు జీవితంలోకి తీసుకురావడమే మనందరి లక్ష్యం. శారీరక గాయాలు మానిపోయినా, మనసుకు తగిలిన గాయం నుంచి బయటపడటానికి సమయం పడుతుంది. అందుకే తనకు వైద్యంతో పాటు ప్రేమ, ఆప్యాయత, మానసిక ధైర్యం కూడా అందించాలి" అని అన్నారు. తను మళ్లీ స్వేచ్ఛగా నడవాలి. తన చేతులతో రాయాలి. తోటి పిల్లలతో కలిసి సంతోషంగా గడపాలి. తన కలలను నెరవేర్చుకునేలా ఎదగాలి. అందుకు అవసరమైన ప్రతి సహాయాన్ని అందిస్తాం. తను పూర్తిగా కోలుకునే వరకు తన బాధ్యత నేను తీసుకుంటాను. ఆ కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటాను అని మంత్రి భరోసా ఇచ్చారు.

ఇంటికి వెళ్లాక కూడా బిడ్డను జాగ్రత్తగా చూసుకోవాలి

బాలిక త్వరలోనే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే దశకు చేరుకుంటోందని వైద్యులు తెలిపారు. అయితే డిశ్చార్జ్ తర్వాత కూడా పునరావాస చికిత్స, మానసిక మద్దతు, అవసరమైన తదుపరి శస్త్రచికిత్సలు కొనసాగించాల్సి ఉంటుందని వివరించారు.దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. బాలిక ఇంటికి వెళ్లిన తర్వాత కూడా వైద్య సంరక్షణలో ఎలాంటి లోటు ఉండకుండా ఏర్పాట్లు చేస్తామని స్పష్టం చేశారు. స్థానికంగా మానసిక వైద్య నిపుణుడిని అందుబాటులో ఉంచుతామని, అనంతపురం సర్వజన ఆసుపత్రి సహకారంతో పునరావాస చికిత్స కోసం ప్రత్యేక థెరపిస్ట్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆర్థోపెడిక్ చికిత్స, ఫిజియోథెరపీ, భవిష్యత్తులో అవసరమయ్యే శస్త్రచికిత్సలపై మణిపాల్ వైద్యులు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కోరారు. ఇంటి వద్ద ఎలాంటి ఇన్ఫెక్షన్లు, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారాలకు సూచించారు.

ప్రాణాలు కాపాడిన మీ అందరికీ రుణపడి ఉంటాం

బాలిక ప్రాణాలను కాపాడేందుకు కృషి చేసిన మణిపాల్ ఆసుపత్రి వైద్య బృందానికి మంత్రి లోకేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "మీరు కేవలం వైద్యం చేయలేదు. ఒక చిన్నారి ప్రాణాలను కాపాడారు. ఒక కుటుంబంలో మళ్లీ ఆశలు చిగురించేలా చేశారు. ఆ బిడ్డ మళ్లీ నవ్వుతోందంటే మీ అందరి కృషే కారణం. మీ సేవలను ఎప్పటికీ మర్చిపోలేం" అని వైద్యులను అభినందించారు. అనంతపురంలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులను కూడా ప్రత్యేకంగా ప్రశంసించారు. బృందంలోని ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఒక డాక్టర్ బాలికతో తెలుగులో మాట్లాడుతూ ఆమెకు, తల్లిదండ్రులకు ధైర్యం కల్పిస్తున్నారని వైద్యులు తెలిపారు. బాలిక కోలుకుంటున్న తీరు పట్ల తల్లిదండ్రులు సంతోషంగా ఉన్నారని, మొదటి నుంచీ శ్రద్ధ తీసుకుంటున్న మంత్రి లోకేష్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారని వివరించారు

పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 101 వ జయంతి ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ



కర్నూల్ సిటీ నంది పత్రిక పుట్టపర్తి నియోజకవర్గం లో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 101వ జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.పుట్టపర్తి నియోజకవర్గంలోని ప్రశాంతి నిలయం వేదికగా జయంతి ఉత్సవాల ప్రారంభ వేడుకల్లో భాగంగా సాయిబాబా మరియు వేణుగోపాలస్వామి రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడుతోంది.ప్రతీ ఏటా నవంబర్ 23న జరిగే బాబా జయంతి వేడుకలకు నాందిగా నవంబర్ 18న ఈ రథోత్సవాన్ని నిర్వహిస్తారు.జయంతి వేడుకల్లో భాగంగా నిర్వహించిన మహా రథోత్సవం భక్తుల ఆధ్యాత్మిక సందడితో కనులపండుగగా సాగింది. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ పరిశీలకులు, ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ పాల్గొని బాబా దర్శనానంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని దర్శించుకున్నారు.

పుట్టపర్తి నియోజకవర్గం లో సర్పంచ్ ఎన్నికలలో వ్యవహరించాల్సిన విషయాలను చర్చించడం

నామినేషన్ వేసే విధానాలపై చర్చించడం జరిగింది

ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ



కర్నూల్ సిటీ నంది పత్రిక పుట్టపర్తి నియోజకవర్గం పల్లె కార్యాలయం నందు మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి మరియు పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో, 2వ ఫేస్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురించి విస్తృతంగా చర్చించడం జరిగింది.ఈ సమావేశంలో పుట్టపర్తి నియోజకవర్గం పరిశీలకులు, ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ పాల్గొని, కూటమి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. నామినేషన్ వేసే విధానం, పాటించాల్సిన నియమ నిబంధనలు, అవసరమైన పత్రాలు, గ్రామాల్లో అనుసరించాల్సిన వ్యూహం, ప్రచార విధానం మరియు గెలుపు కోసం తీసుకోవాల్సిన చర్యలపై అభ్యర్థులకు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- సామాజిక భద్రతకు పెద్దపీట.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు,

- వర్ధన్నపేట నియోజకవర్గంలో 2,161 మందికి చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ,

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,

- అంబేద్కర్ భవన్లో లబ్ధిదారులకు చేయూత పింఛన్ పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద



హన్మకొండ నవంబర్ 18 సమాజంలోని పేదలు, నిరుపేదలు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతూ, వారికి ఆర్థిక భరోసా కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.బుధవారం సాయంత్రం హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో గ్రేటర్ వరంగల్ పరిధిలోని వర్ధన్నపేట నియోజకవర్గ లబ్ధిదారుల కోసం ఏర్పాటు చేసిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి , వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్నలతో కలిసి లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ, సమాజంలోని అన్ని వర్గాలకు అండగా నిలుస్తోందని కొనియాడారు.సామాజిక భద్రత ప్రతి ఒక్కరి హక్కు అనే లక్ష్యంతో ప్రభుత్వం చేయూత పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టిందని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత, చేనేత వృత్తులపై ఆధారపడిన వారికి ఆర్థిక చేయూత అందించడం అభినందనీయమన్నారు. పింఛన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, అర్హులైన లబ్ధిదారులకు ఆత్మగౌరవంతో జీవించేందుకు భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు.గ్రేటర్ వరంగల్ పరిధిలోని వర్ధన్నపేట నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 2,161 మంది లబ్ధిదారులకు నూతనంగా చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. వీరిలో 1,426 మంది వితంతువులు, 478 మంది దివ్యాంగులు, 139 మంది కల్లుగీత కార్మికులు, 5 మంది చేనేత కార్మికులు, 20 మంది అవివాహిత ఒంటరి మహిళలు, 93 మంది వివాహిత ఒంటరి మహిళలు ఉన్నారు.అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పింఛన్లు మంజూరు చేయడం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పదేళ్లుగా ఎదురుచూస్తున్న అర్హులకు పింఛన్లు అందించడం అభినందనీయమని, ఇందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఆరు గ్యారంటీల అమలుతో పాటు పేదలకు సన్నబియ్యం, , మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అదేవిధంగా ఈ నెల 19వ తేదీ నుంచి ప్రతి కుటుంబ పెద్దకు రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయడం పేద కుటుంబాలకు ఎంతో భరోసానిస్తుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో లబ్ధిదారులకు వివిధ విధాలుగా ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. ఈ పథకాల ద్వారా వారు ఆర్థికంగా పురోగతి సాధిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. అర్హులు సంబంధిత పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెన్షన్ పొందిన లబ్ధిదారులకు ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. పింఛన్లు నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాకు మొత్తం 11,750 నూతన చేయూత పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందులో గ్రేటర్ వరంగల్ పరిధిలోని మూడు వార్డులకు సంబంధించి వర్ధన్నపేట నియోజకవర్గంలో 1,386 మంది లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. లబ్ధిదారుల ఖాతాల్లో రూ.34 లక్షలు జమ చేసినట్లు, ప్రతి నెలా క్రమం తప్పకుండా పింఛన్లు అందజేస్తామని తెలిపారు. అధికారుల సమన్వయంతో అన్ని కేటగిరీల అర్హులకు పింఛన్లు అందిస్తున్నామని, అర్హులైన వారు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బల్దియా ఇన్‌చార్జి అదనపు కమిషనర్ సమ్మయ్య, హనుమకొండ జిల్లా డీఆర్‌డీఏ మేన శ్రీను, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, బిర్రు శ్రీనివాస్, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి జిల్లాలో వైఎస్ఆర్సిపి ని వీడి టిడిపిలో చేరిన 15 కుటుంబాలు

తెలుగుదేశం పార్టీ హాయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి టిడిపిలో చేరుతున్న ప్రజలు

ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ



కర్నూల్ సిటీ నంది పత్రిక పుట్టపర్తి జిల్లా కొత్తచెరువు మండలం ఇరగంపల్లె గ్రామానికి చెందిన 15 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హాయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఈరోజు వైఎస్ఆర్సిపి సంబంధించిన నాయకులు టిడిపి పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గం పరిశీలకులు, ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ పాల్గొన్నారు.

పలాస డివిజన్ లో అన్ని విద్యాసంస్థలకు రేపు సెలవు

జిల్లాలో అన్ని అంగన్వాడి కేంద్రాలకు రేపు సెలవు

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి



శ్రీకాకుళం, బ్యూరో చీఫ్ నవంబర్ 18 నంది పత్రిక: తీవ్ర అక్వాన్ తుఫాను కారణంగా పలాస డివిజన్ లో అన్ని యాజమాన్యాల పరిధిలోని అన్ని రకాల విద్యాసంస్థలకు గురువారం19 సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు జిల్లా మొత్తంగా సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ సహా అన్ని యాజమాన్యాల పరిధిలోని పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, కరస్పాండెంట్లు ఈ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. జిల్లాలో మిగిలిన చోట్ల స్థానిక పరిస్థితులు అనుసరించి విద్యాశాఖ అధికారులు నివేదిక ప్రకారం సంబంధిత విభాగాల అధికారులు సెలవు ప్రకటించవచ్చని పేర్కొన్నారు. అధికారులు, పాఠశాల యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండి విద్యార్థుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

కోటి కుటుంబాలకు ధీమా..

ఇందిరమ్మ బీమా' పథకానికి శ్రీకారం!

'ఇందిరమ్మ బీమా' దరఖాస్తుల విడుదల!

1859 ఏళ్ల వయసున్న వారికి రూ.5 లక్షల రక్షణ

ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

సిద్దిపేట వేదికగా రేపు సీఎం శ్రీకారం,

హైదరాబాద్ నవంబర్ 18 రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా అందాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ శాఖల్లో అమలవుతున్న బీమా పథకాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని సూచించారు. ఈ నెల 19న సిద్దిపేట బహిరంగ సభలో ఇందిరమ్మ బీమా దరఖాస్తుల స్వీకరణను ముఖ్యమంత్రి ప్రారంభించనున్న నేపథ్యంలో ఇందిరమ్మ బీమా, ఇందిరమ్మ చీరల పంపిణీపై జూబ్లీహిల్స్ నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా పథకం అమలు కావాలని, దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చెప్పారు. బీమా పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికి ఐదు లక్షల రూపాయల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నారు. ఈ బీమా వల్ల ఉపాధి హామీ కూలీలతో పాటు లక్షలాది మంది పేదలు లబ్ధి పొందుతారని తెలిపారు. ఇప్పటికే అమలవుతున్న వివిధ రకాల బీమా పథకాల్లో జీవిత బీమా కింద రెండు లక్షలు, ప్రమాద బీమా కింద పది లక్షల రూపాయల వరకు అందిస్తున్నట్లు సమావేశంలో అధికారులు వివరించారు. వివిధ శాఖల ద్వారా ఇప్పటికే అమలవుతున్న బీమా పథకాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి, వారికి లభిస్తున్న ప్రమాద బీమా ప్రయోజనాలను కొనసాగించేలా చూడాలన్నారు. కొన్ని శాఖల్లో ప్రస్తుతం ఉన్న రూ.2 లక్షల జీవిత బీమాను ఇందిరమ్మ బీమా పరిధిలోకి తీసుకువచ్చి రూ.5 లక్షలకు పెంచాలని సూచించారు.రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి బీమా భద్రత అందుకుంటున్న వారిలో ఏ ఒక్కరినీ కూడా మినహా యించడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. సిద్దిపేట బహిరంగ సభలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని సమావేశంలో స్పష్టం చేశారు. పంపిణీకి వీలుగా చీరలను తక్షణమే అన్ని జిల్లాలకు తరలిం చాలని సూచించారు. ఇందిరమ్మ బీమా, ఇందిరమ్మ చీరల పంపిణీపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. ఇందిరమ్మ చీరల పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ బీమా పథకంపై విస్తృతంగా ప్రచారం చేయాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బీమా దరఖాస్తులను గ్రామస్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు దీనిపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు.



విద్యార్థుల్లో ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించాలి

- ములుగు ఆర్డీవో కృష్ణవేణి,

ములుగు నవంబర్ 18 విద్యార్థుల్లో ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నికల ప్రక్రియ, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించాలని ములుగు రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి సూచించారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల (జూజం) ఆధ్వర్యంలో బుధవారం ములుగు ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఆర్డీవో కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన ఈ పోటీల్లో ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 10 మండలాల పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి విద్యార్థి ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బాధ్యతాయుత పౌరులుగా ఎదగడంతో పాటు ఎన్నికల ప్రక్రియలో చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.స్వచ్ఛమైన ఓటరు జాబితా ప్రాముఖ్యత, ఓటు హక్కు ప్రాధాన్యత అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా, ఓటరు జాబితా తయారీ, సవరణలు, ఈవీఎంలు, వీవీప్యాట్, పోలింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై క్విజ్ పోటీల ద్వారా విద్యార్థుల అవగాహనను పరీక్షించారు.పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అధికారులు బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ భవిష్యత్తులోనూ ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల ద్వారా ఎన్నికల అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు తహసీల్దార్ విజయభాస్కర్, మండల విద్యాధికారి వజ్జ తిరుపతి, డిప్యూటీ తహసీల్దార్ నితీష్, ఎన్నికల అధికారులు, ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



డీఏ - జూగ పథకం పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలి



- పథకం పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలి: ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో

గోవిందరావుపేట మండలంలో అభివృద్ధి పనులు, ఆశ్రమ పాఠశాల, బాలికల పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన పీఓ

ఏటూరునాగారం, నవంబర్ 18: గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాల కల్పనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ధర్తి ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (ణూా-జీఖ+ూా) పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు. పథకం అమలు పురోగతిని స్వయంగా పరిశీలించేందుకు బుధవారం గోవిందరావుపేట మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి నిర్మాణ పనులు, విద్యాసంస్థల నిర్వహణను క్షేత్రస్థాయిలో సమీక్షించారు.

పథకం కింద సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణ పనుల పరిశీలన: గోవిందరావుపేట మండలం కార్లాపల్లి గ్రామంలో ణూా-జీఖ+ూా పథకం కింద చేపడుతున్న సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణ పనులను పీఓ పరిశీలించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్లాస్టరింగ్ పనుల పురోగతిని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనుల్లో ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సదుపాయాలు, విద్యా ప్రమాణాల పరిశీలన: అనంతరం ూూూ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించిన పీఓ వంటగది, స్టోర్ గదులను పరిశీలించారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న గ్యాస్ సిలిండర్లు, వంట సామగ్రి నిల్వలు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన పరిమాణాల్లో పెద్ద, చిన్న వంట పాత్రలు అందుబాటులో ఉండేలా చూడాలని, విద్యార్థులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.

అలాగే పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి చదువు, పరీక్షల సన్నద్ధత, అభ్యసన స్థాయిని తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న 21 రకాల సదుపాయాల అమలు, ఖీ=ూా యాప్ ద్వారా హాజరు నమోదు, వివరాల నవీకరణను పరిశీలించారు. విద్యార్థుల్లో చదవడం, రాయడం వంటి అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, తరగతి గదుల్లో మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని సూచించారు. పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి, సమస్యలను పరిష్కరించాలని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు.

కింద బాలికల హాస్టల్‌లో 20 యూనిట్ల నిర్మాణ పనుల పరిశీలన: తదుపరి చల్వాయి పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌ను సందర్శించిన పీఓ, ణూా-జీఖ+ూా పథకం కింద బాలికల కోసం చేపడుతున్న టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ నిర్మాణంలో 10 టాయిలెట్లు, 10 బాత్‌రూమ్‌లు కలిపి మొత్తం 20 యూనిట్లు ఏర్పాటు చేస్తున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. బాలికలకు అవసరమైన పారిశుధ్య సదుపాయాలు మెరుగుపడేలా నిర్మాణ పనులను నాణ్యతతో, ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనుల నాణ్యత, పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.

గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతి, పారిశుధ్య సౌకర్యాల కల్పనకు ణూా-జీఖ+ూా పథకం ద్వారా చేపడుతున్న పనులు ఎంతో కీలకమని పీఓ లెనిన్ వత్సల్ టోప్పో పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి పనిని బాధ్యతతో, నాణ్యతతో పూర్తి చేయాలని, విద్యార్థుల సంక్షేమం మరియు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో

గోవిందరావుపేట మండలంలో అభివృద్ధి పనులు, ఆశ్రమ పాఠశాల, బాలికల పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన పీఓ

గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాల కల్పనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ధర్తి ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (ణూా-జీఖ+ూా) పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు. పథకం అమలు పురోగతిని స్వయంగా పరిశీలించేందుకు బుధవారం గోవిందరావుపేట మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి నిర్మాణ పనులు, విద్యాసంస్థల నిర్వహణను క్షేత్రస్థాయిలో సమీక్షించారు.ణూా-జీఖ+ూా పథకం కింద సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణ పనుల పరిశీలన: గోవిందరావుపేట మండలం కార్లాపల్లి గ్రామంలో ణూా-జీఖ+ూా పథకం కింద చేపడుతున్న సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణ పనులను పీఓ పరిశీలించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్లాస్టరింగ్ పనుల పురోగతిని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనుల్లో ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సదుపాయాలు, విద్యా ప్రమాణాల పరిశీలన: అనంతరం ూూూ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించిన పీఓ వంటగది, స్టోర్ గదులను పరిశీలించారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న గ్యాస్ సిలిండర్లు, వంట సామగ్రి నిల్వలు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన పరిమాణాల్లో పెద్ద, చిన్న వంట పాత్రలు అందుబాటులో ఉండేలా చూడాలని, విద్యార్థులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.

అలాగే పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి చదువు, పరీక్షల సన్నద్ధత, అభ్యసన స్థాయిని తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న 21 రకాల సదుపాయాల అమలు, ఖీ=ూా యాప్ ద్వారా హాజరు నమోదు, వివరాల నవీకరణను పరిశీలించారు. విద్యార్థుల్లో చదవడం, రాయడం వంటి అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, తరగతి గదుల్లో మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని సూచించారు. పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి, సమస్యలను పరిష్కరించాలని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. ణూా-జీఖ+ూా కింద బాలికల హాస్టల్‌లో 20 యూనిట్ల నిర్మాణ పనుల పరిశీలన: తదుపరి చల్వాయి పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌ను సందర్శించిన పీఓ, ణూా-జీఖ+ూా పథకం కింద బాలికల కోసం చేపడుతున్న టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ నిర్మాణంలో 10 టాయిలెట్లు, 10 బాత్‌రూమ్‌లు కలిపి మొత్తం 20 యూనిట్లు ఏర్పాటు చేస్తున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. బాలికలకు అవసరమైన పారిశుధ్య సదుపాయాలు మెరుగుపడేలా నిర్మాణ పనులను నాణ్యతతో, ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనుల నాణ్యత, పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతి, పారిశుధ్య సౌకర్యాల కల్పనకు ణూా-జీఖ+ూా పథకం ద్వారా చేపడుతున్న పనులు ఎంతో కీలకమని పీఓ లెనిన్ వత్సల్ టోప్పో పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి పనిని బాధ్యతతో, నాణ్యతతో పూర్తి చేయాలని, విద్యార్థుల సంక్షేమం మరియు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ముఖ్యమంత్రితో పాటే రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించాలి

- నవంబర్ 19న సిద్దిపేటలో పథకాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,

- గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవాలు నిర్వహించాలి,

- ప్రతి కుటుంబం నుంచి బీమా పొందే వ్యక్తి, నామినీ వివరాలతో దరఖాస్తులు సేకరించాలి,

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు,

ములుగు నవంబర్ 18 రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించే సమయంలోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఒకేసారి ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవ ఏర్పాట్లు, దరఖాస్తుల సేకరణ, ప్రజలకు అవగాహన కల్పించడం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, నవంబర్ 19న సిద్దిపేట జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారని తెలిపారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డులో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి, ప్రతి కుటుంబం నుంచి బీమా పొందే వ్యక్తి, నామినీ వివరాలతో కూడిన దరఖాస్తులను సేకరించాలని ఆదేశించారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అర్హులైన ఏ కుటుంబం కూడా పథకానికి దూరం కాకుండా చూడాలని స్పష్టం చేశారు.పథకం ప్రయోజనాలు, దరఖాస్తు విధానం, ప్రత్యేక శిబిరాల వివరాలను ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాతో పాటు గ్రామాల్లో మైక్ ప్రచారం, పోస్టర్లు, కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పథకం అమలును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, సీపీఓ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



దేశంలోని సమస్త కార్మికుల సమస్యల పరిష్కారం కోసం,హక్కుల రక్షణ కోసం, ప్రభుత్వ మరియు ప్రజల ఆస్తుల పరిరక్షణ కోరుతూ చలో ఢిల్లీ :-సీఐటీయూలి

దేశవ్యాప్తంగా యావత్ కార్మిక వర్గం హక్కుల కోసం డిసెంబర్ 1 2 3 తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు కార్మికులు పాల్గొనాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు పిలుపునిచ్చారు స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశం అనంతరం పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ముందుగా జరిగిన సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసురత్నం అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, కే మహమ్మద్ గౌస్, షేభారాణి,నిర్మల,గురుస్వామి,జిల్లా కార్యదర్శులు లక్ష్మణ్, బాల వెంకట్, రామ్ నాయక్, శివరాం, రమణకుమారి, నాగమణి లు పాల్గొనడం జరిగింది.అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ కార్మిక హక్కుల నారించే నాలుగు లేబర్ కోర్సును రద్దు చేయాలని 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కార్మికులందరికీ కనీస వేతనం 42,000గా నిర్ణయించి అమలు చేయాలని స్కీమ్ వర్కర్లైన అంగన్వాడీ ఆశా మధ్యాహ్న భోజనం అదేవిధంగా జాతీయ ఆరోగ్య మిషను సర్వ శిక్ష అభియాన్ గ్రామీణ ఉపాధి తదితర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ స్కీములో పనిచేస్తున్న వారందరినీ కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టాలు అమలు చేయాలి వివిధ ప్రభుత్వ శాఖలు సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని రెగ్యులర్ చేయాలని హమాలీ ఆటో ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్, హకర్స్, గిగ్ వర్కర్లు వంటి అసంఘటితరంగా కార్మికులందరికీ సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, రిటైర్ అయిన కార్మికులకు కనీస పెన్షన్ 21000గా నిర్ణయించి అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో, శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రభుత్వ మరియు ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెట్టే చర్యలను ఆపాలని, భూమి,నీరు- అడవులపై ప్రజల హక్కులను పరిరక్షించాలని కోరుతూ ఈ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిసెంబర్ 1,2,3 తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని సిఐటియుగా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ చలో ఢిల్లీ కార్యక్రమంలో లక్షలాదిమంది కార్మికులు పాల్గొన నున్నారని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలైనా సంపద సృష్టికర్తలైన కార్మిక వర్గం పరిస్థితి ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని మరింత దుర్భరంగా మారుతుంది అన్నారు. శతాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నేటికీ నాలుగు లేబర్ కోడులుగా కుదింపు చేసి కార్మికులకు హక్కులు లేకుండా పెట్టుబడుదారులకు కార్పొరేట్ సంస్థలకు నయా బానిసలుగా చేసే విధానాలను సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తుందని కార్మికుల సంక్షేమం కంటే పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు ప్రయోజనాలే ముఖ్యంగా చేస్తున్న మోడీ ప్రభుత్వానికి హెచ్చరికను చేయడం కోసం జరుగుతున్న ఈ పోరాటాన్ని ప్రజలందరూ గమనించి రాబోయే కాలంలో మోడీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపే రీతిలో ప్రజలందరూ సమయత్వం కావాలని పిలుపునిచ్చారు.



పట్టభద్రుల ఓటరు జాబితా రూపకల్పనను పకడ్బందీగా పూర్తి చేయాలి



- ఫారం-18 దరఖాస్తులను బల్క్‌గా స్వీకరించరాదు,

- ఓటరు నమోదు దరఖాస్తులను నిబంధనల

పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గాల ఓటరు జాబితాల నూతన రూపకల్పన ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని భారత ఎన్నికల సంఘం కార్యదర్శి సుమన్ కుమార్ దాస్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం న్యూఢిల్లీ నుంచి భారత ఎన్నికల సంఘం కార్యదర్శి సుమన్ కుమార్ దాస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటరు జాబితాల నూతన రూపకల్పన (డి-నోవో) ప్రక్రియ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బోర్ఖడే హేమంత్ సహదేవరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహబూబ్‌నగర్‌రంగారెడ్డిహైదరాబాద్, వరంగల్‌ఖమ్మంనల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటరు జాబితాల నూతన తయారీ ప్రక్రియలో ఇప్పటివరకు సాధించిన పురోగతిని సమీక్షించారు. ఓటరు నమోదు, దరఖాస్తుల పరిశీలన, అర్హులైన పట్టభద్రులను ఓటరు జాబితాలో చేర్చడం తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ముఖ్యంగా పట్టభద్రుల ఓటరు నమోదుకు సంబంధించిన ఫారం-18 దరఖాస్తులను బల్క్‌గా స్వీకరించరాదని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియలో ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటించాలని, దరఖాస్తుదారుల అర్హతలు, సంబంధిత ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. అర్హులైన పట్టభద్రుల పేర్లు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చూడడంతో పాటు అనర్హుల పేర్లు జాబితాలో చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో ఖమ్మంవరంగల్‌నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు జాబితా నూతన రూపకల్పన ప్రక్రియను నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఓటరు నమోదు దరఖాస్తుల పరిశీలనను నిబంధనల ప్రకారం చేపట్టి, నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో కె. కృష్ణవేణి, డిప్యూటీ తహసీల్దార్ నితీష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంలో మహిళలకు అగ్రస్థానం





- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,

హన్మకొండ నవంబర్ 18 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంలో మహిళలకు అగ్రస్థానం కల్పిస్తుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, తదితరులు హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించి... రాష్ట్ర గీతాన్ని ఆలపించారు అనంతరం లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. మహిళల సాధికారత సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. మహిళల అభ్యున్నతికి చేపడుతున్న ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సానుకూల మార్పులు తీసుకొస్తుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులందరికీ చేయూత పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ

గతంలో సంక్షేమ పథకాల కోసం ప్రజలు ప్రజాప్రతినిధుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి అధికార యంత్రాంగమే నేరుగా వారి ఇళ్లకు వెళ్లి పెన్షన్లు మంజూరు చేసే విధానానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి ఒకే రోజు 2,698 మందికి పెన్షన్ల మంజూరు పత్రాలు అందించడం ప్రజాపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలు, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా రూపొందించబడ్డాయని ఎమ్మెల్యే వివరించారు. సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు, ఇతర సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరుస్తున్నామని చెప్పారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటికే 5,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, అర్హులైన మిగతా లబ్ధిదారులకు కూడా దశలవారీగా ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఒకేసారి మంజూరు చేయడం సాధ్యం కాదని, అర్హత ఆధారంగా విడతలవారీగా అందిస్తామని స్పష్టం చేశారు. ఇళ్ల స్థలం ఉన్న అర్హులకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించే విధానాన్ని కూడా వివరించారు. పేదల గృహ అవసరాలను తీర్చేందుకు కొత్తగా టవర్స్ నిర్మాణానికి కూడా చర్యలు చేపట్టామని తెలిపారు.పెన్షన్ల మంజూరులో ఎలాంటి రాజకీయ వివక్షకు తావులేదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.లబ్ధిదారుల నుంచి పెన్షన్లు లేదా ఇతర సంక్షేమ పథకాల మంజూరు కోసం ఎవరైనా ఒక్క రూపాయి డిమాండ్ చేసినా సహించేది లేదని హెచ్చరించారు. దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ పథకాలు నేరుగా అర్హులైన ప్రజలకు చేరాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఎవరైనా డబ్బులు అడిగితే తన క్యాంపు కార్యాలయానికి లేదా స్థానిక ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇప్పటికే పెన్షన్లు మంజూరైన వారితో పాటు ఇంకా అర్హత ఉండి పెన్షన్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, క్యాంపు కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం లేదా మున్సిపల్ అధికారుల దృష్టికి తమ సమస్యలను తీసుకువస్తే పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెండు మూడు రోజులు ఆలస్యమైనా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూసే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ .. కాళోజి కళాక్షేత్రంలో చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం... వేలాదిగా వచ్చిన లబ్ధిదారులతో ఒక పండగ వాతావరణంలా కనిపిస్తుందన్నారు కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వితంతు, వృద్ధాప్య, దివ్యాంగుల పింఛన్ల కోసం అనేక దరఖాస్తులు వస్తుంటాయని పేర్కొన్నారు. వారందరికీ పింఛన్లు మంజూరు అవుతుండడంతో లబ్ధిదారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. పింఛన్ల మంజూరు నిరంతర ప్రక్రియగా సాగుతుందన్నారు. ప్రభుత్వం అందించే పింఛన్లు కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో సహాయకరంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ వెంకన్న,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. అజీజ్ ఖాన్, జిడబ్ల్యూ ఎంసి కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఇతర అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే
భూముల రీ సర్వే

- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి,

- ఎల్కతుర్తి మండలం పెంచికలపేట గ్రామంలో భూ రీ సర్వే ప్రక్రియపై అవగాహన సదస్సు,



ఎల్కతుర్తి నవంబర్ 18 భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూముల రీ సర్వే ప్రక్రియను చేపట్టినట్లుహనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం పెంచికలపేట గ్రామంలో భూముల రీ సర్వే అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ భూముల రీ సర్వే చేయడం ద్వారా పట్టాదారు, భూ విస్తీర్ణం, తదితర అన్ని వివరాలు పారదర్శకంగా ఉంటాయన్నారు. భూ రీ సర్వే ప్రక్రియలో స్థానిక రైతుల సహకారం ఎంతో ముఖ్యమన్నారు. భవిష్యత్తులో ఎలాంటి భూ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో చేపట్టే భూముల రీ సర్వే ప్రక్రియలో రైతులు, స్థానికులు సర్వే బృందాలకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముప్పు శైలజ, నాయబ్ తహసిల్దార్ రమేష్, డీఐ సారంగపాణి, సర్వేయర్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ భరత్ చంద్ర, జీపీవో సందీప్, ఉపసర్పంచ్ అశోక్, సర్వేయర్లు, ఇతర అధికారులు, రైతులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థ పై విద్యార్థులకు అవగాహన తీసుకురావాలి

- హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి,

- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ ద్వారా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేసిన కలెక్టర్,



హన్మకొండ నవంబర్ 18 ప్రజాస్వామ్య వ్యవస్థ పై విద్యార్థులకు పూర్తి అవగాహన తీసుకురావాలని హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాలలో భాగంగా ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల ప్రక్రియపై వివిధ పాఠశాలల విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠశాల దశ నుండి ప్రజాస్వామ్య వ్యవస్థ పై అవగాహన పెంపొందించడం, ఓటర్లు తమ హక్కులు, బాధ్యతలను సక్రమంగా వినియోగించుకునేవిధంగా చేపట్టే వివిధ కార్యక్రమాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి మోహన్, హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, ఇతర అధికారులతో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితా పకడ్బందీగా చేపట్టాలి



హన్మకొండ నవంబర్ 18

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితా రూపకల్పనను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా చేపట్టాలని భారత ఎన్నికల సంఘం కార్యదర్శి సుమన్ కుమార్ దాస్ తెలిపారు.బుధవారం న్యూఢిల్లీలోని భారత ఎన్నికల సంఘం కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాల రూపకల్పన పురోగతిపై ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈసీఐ కార్యదర్శి మాట్లాడుతూ పట్టభద్రుల ఓటరు నమోదుకు సంబంధించి ఫారం-18 దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ బల్క్‌గా స్వీకరించరాదని స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తును వ్యక్తిగతంగా పరిశీలించి, దరఖాస్తుదారుల అర్హతలు, సమర్పించిన ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.మహబూబ్‌నగర్‌రంగారెడ్డి హైదరాబాద్, వరంగల్‌ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటరు నమోదు ప్రక్రియలో ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. అర్హులైన పట్టభద్రులందరికీ ఓటరు జాబితాలో చోటు కల్పించడంతో పాటు, అనర్హుల పేర్లు నమోదు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మొత్తం ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూహనుమకొండ జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కోసం సుమారు 68 వేల దరఖాస్తులు అందినట్లు తెలిపారు. 2024 సంవత్సరంతో పోలిస్తే ఈసారి దరఖాస్తుల సంఖ్య గణనీయంగా ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కోసం ఇప్పటికే రెసిడెన్సీయల్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్స్ , ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాలను నిర్వహించి ఓటరు నమోదు ప్రక్రియను చేపట్టామని తెలిపారు. వచ్చిన దరఖాస్తుల పరిశీలన కొనసాగుతుందని చెప్పారు. వచ్చిన దరఖాస్తులలో సుమారు 400 ఫారాలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిశీలనకు బీఎల్ఓలను నియమించినట్లు పేర్కొన్నారు.

దరఖాస్తులన్నింటినీ క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, పరిష్కరించే ప్రక్రియ కొనసాగిస్తున్నామని కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ అంశంపై ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులతో సమావేశం



హన్మకొండ నవంబర్ 18 హనుమకొండ జిల్లా పరిధిలో... గౌరవెల్లి ప్రాజెక్టు, కొత్త రైల్వే లైన్లు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు సంబంధించి చేపట్టే భూసేకరణ అంశంపై స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజ్,జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ సమావేశమై భూ సేకరణకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, జిడబ్ల్యూఎంసి సిపిఓ రవీంద్ర రెడేకర్, సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో ప్రతి కుటుంబాన్ని భాగస్వామ్యం చేయాలి

- సీఎస్ సంజయ్ జాజు,

- నవంబర్ 19న ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్ర వ్యాప్తంగా పథకం ప్రారంభోత్సవాలు,

- గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో రెండు వారాల పాటు ప్రత్యేక దరఖాస్తుల స్వీకరణ శిబిరాలు,

- ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో ప్రారంభ కార్యక్రమాలు నిర్వహించాలి,

- బీమా పొందే వ్యక్తి, నామినీ వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలి,

- సోషల్ మీడియా, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా ప్రతి ఇంటికీ పథకం సమాచారం చేరవేయాలి,

హన్మకొండ నవంబర్ 18

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

బుధవారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవ ఏర్పాట్లు, దరఖాస్తుల సేకరణ, ప్రజలకు అవగాహన కల్పించే అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిసీఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవంబర్ 19న సాయంత్రం సిద్దిపేట జిల్లా నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరిగే సమయంలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లోని వార్డుల్లో కూడా పథకాన్ని ప్రారంభించాలని ఆదేశించారు.

ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రారంభోత్సవాలు

పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని సీఎస్ సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులను కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని, అన్ని ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రారంభోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు.

ప్రతి గ్రామం, వార్డులో ప్రత్యేక శిబిరాలు

పథకం ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి అందేలా రాబోయే రెండు వారాల పాటు గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని సీఎస్ ఆదేశించారు. ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తు ఫారం సేకరించాలని, బీమా పొందే వ్యక్తి వివరాలతో పాటు నామినీ వివరాలను కూడా తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల్లో అవసరమైన వివరాలన్నీ స్పష్టంగా, తప్పులు లేకుండా నమోదు చేయాలని తెలిపారు. గ్రామ, వార్డు స్థాయిలో అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకొని ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తు అందేలా చర్యలు చేపట్టాలని, ఎవరూ నమోదు ప్రక్రియలో మిగిలిపోకుండా పర్యవేక్షించాలని సూచించారు.

ప్రచార కార్యక్రమాలను విస్తృతం చేయాలి

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యం, ప్రయోజనాలు, దరఖాస్తు విధానంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సీఎస్ తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా వేదికలను కూడా సమర్థవంతంగా వినియోగిం చుకోవాలని సూచించారు. గ్రామాల్లో మైక్ ప్రచారం, పోస్టర్లు, కర పత్రాలు, ప్రజా సమావేశాల ద్వారా పథకం వివరాలను ప్రజలకు తెలియజేయాలని, ప్రత్యేక శిబిరాల నిర్వహణ తేదీలు, ప్రదేశాల గురించి ముందుగానే ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రతి కుటుంబానికి పథకం సమాచారం చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రారంభోత్సవ ఏర్పాట్లు, దరఖాస్తుల సేకరణ, ప్రచార కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో.. ణ=ా శ్రీను, సీపీఓ, ఈడిఎం పాల్గొన్నారు



ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి స్థల పరిశీలన

- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్,

హన్మకొండ నవంబర్ 18 జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి..కాజీపేట జాగిరు లోని ఇందిరమ్మ కాలనీ లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి కావాలిసిన స్థలాన్ని బుధవారం పరిశీలన చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్... నివాస యోగ్యానికి సంబందించిన పలు అంశాల పైన హౌసింగ్ శాఖ పీడీ, తహసీల్దార్ రాజు తో చర్చించారు.ఈ కార్యక్రమం లో రెవిన్యూ, హౌసింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com